## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :115 | శనివారం, నవంబర్ 23, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2





### ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసిన

## వైకాపా పాలన

**వ్యవస్థలను నిర్వీర్యం ...అప్పుల కుప్పగా ఆర్థిక రంగం**

**ఇప్పుడిప్పుడే గాడిలో పెట్టే ప్రయత్నాలు చేపట్టాం**

**'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో ముందుకు**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా వైకాపాపాలన సాగిందని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. అన్ని వ్యవస్థలను దెబ్బతీసారని, ఆర్థికంగా దోచుకున్నారని మండిపడ్డారు.



2లో

### ఖర్గే, రాహుల్‌కు రూ.100 కోట్ల

## పరువు నష్టం నోటీసులు

ఢిల్లీ: తనపై నిరాధార ఆరోపణలు చేసినందుకుగాను కాంగ్రెస్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సుప్రియా శ్రీనాట్‌లకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. క్షమాపణలు చెప్పాలని, లేకుంటే



# అదానీ.. నేరం రుజువైతే అమెరికాలో పాతికేళ్ల జైలు శిక్ష

**లంచం ఇచ్చినందుకు ఐదేళ్లు.. మోసం కింద 20 ఏళ్ల వరకు..**

**అమెరికా-భారత్ మధ్య నేరగాళ్ల అప్పగింత ఒప్పందం**

**దీని ప్రకారం అదానీని అప్పగించాలని అమెరికా కోరే చాన్స్**

**క్యాపిటల్ మార్కెట్ అక్రమాలపై కఠినంగా ఆ దేశ చట్టాలు**

**అడిగితే అప్పగించక తప్పదు.. ఇండో అమెరికన్ లాయర్ రవిబాత్రా**

**అప్పీలుకు అదానీకి అవకాశం.. ఒప్పందాలు, జరిమానా**

**చెల్లింపుల ద్వారా రాజీకి అనుమతిస్తున్న అమెరికా చట్టాలు**



న్యూయార్క్, నవంబరు 22: లంచాలు, మోసం అభియోగాలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూపు అధినేత గౌతమ్ అదానీని అప్పగించాలని అమెరికా కోరుతుందా? ఆయన అరెస్టు తప్పదా? నేరం రుజువైతే ఎన్నేళ్లు జైలు శిక్ష పడుతుంది? ఇలా ఎన్నెన్నో ప్రశ్నలు! సౌర విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకునేందుకు రాష్ట్రాలకు అదానీ గ్రూప్ రూ.2029 కోట్ల లంచాలు వెదజల్లిందని అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, న్యాయ విభాగం, ఎఫ్‌బీఐ నిర్ధారించిన సంగతి తెలిసిందే. దీనిపై న్యూయార్క్ కోర్టులో అభియోగాలు కూడా నమోదయ్యాయి. ఆయనపై కోర్టు అరెస్టు వారెంటు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అదానీని తమకు అప్పగించాలని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయని భారతీయ అమెరికన్ న్యాయవాది రవి బాత్రా వెల్లడించారు. అమెరికాలో అదానీ సహా 8 మంది ఎదుర్కొంటున్న ఈ కేసు మరింత తీవ్రతరం కావచ్చని అభిప్రాయపడ్డారు. నేరగాళ్ల అప్పగింత ఒప్పందం కింద నిందితులను తమకు అప్పగించాల్సిందిగా కూడా అడగవచ్చని గురువారం ఓ వార్తాసంస్థకు చెప్పారు. 'భారత్‌లాగే అమెరికాతో ఈ ద్వైపాక్షిక ఒప్పందం ఉన్న దేశాలు.. అమెరికా అడిగిన వ్యక్తులను తప్పనిసరిగా అప్పగించాల్సి ఉంటుంది. అమెరికన్ చట్టాలకు లోబడి ఆయా దేశాలు వ్యవహరించేందుకు నిర్దిష్ట ప్రక్రియ ఉంటుంది. అయితే అసాధారణ పరిస్థితుల్లోనే అప్పగింత జరుగుతుంది. మానవీయ కోణం ఆధారంగా చిలీ మాజీ అధ్యక్షుడు అగస్టో పినోచెట్‌ను అమెరికాకు అప్పగించేందుకు బ్రిటన్ నిరాకరించింది. అదానీ, ఇతరుల కేసులో ఇది వర్తించదు' అని బాత్రా స్పష్టం చేశారు.



## గడపగడపకూ 'ఏడాది విజయోత్సవాలు'

**ఈనెల 30న పాలమూరులో రైతు దినోత్సవ సభ**

**డిసెంబర్ 7%-%9 వరకు హైదరాబాద్‌లో లేజర్ షో, కార్నివాల్, సాంస్కృతిక వేడుకలు**

**ఉన్నతస్థాయి సమీక్షలో ప్రజాపాలన విజయోత్సవాల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలు**

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో అమలు చేసిన విప్లవాత్మక పథకాలు, సంక్షేమ కార్యక్రమాల వివరాలను గడపగడపకూ చేర్చాలని ప్రజాపాలన విజయోత్సవాల మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ విజయోత్సవాల్లో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని అధికారులను ఆదేశించింది.

## విజేతలెవరో...?

**నేడే మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు**

ముంబై/రాంచీ: మహారాష్ట్ర, జార్ఖండ్ లో హెూ రాహెూరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమరంలో విజేతలెవరో నేడు తేలిపోనుంది. రెండు రాష్ట్రాల్లో శనివారం ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. అలాగే 13 రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానా ల్లోనూ ఓట్ల లెక్కింపు ప్రారంభించనున్నారు. నాందేడ్ లోక్‌సభ స్థానంతోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్‌లో లోక్‌సభ స్థానానికి సైతం ఉప ఎన్నిక నిర్వహించిన సంగతి తెలిసిందే.

2లో





2లో

**ఇందిర పంచిన భూములను అమ్ముకున్న బీఆర్ఎస్ సర్కార్**

**మేడిగడ్డ కూలినట్టే బీఆర్ఎస్ సర్కార్ కూలిపోయింది**

**మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి**

## ధరణితో రైతులకు అన్యాయం

- మిగతా 2వ పేజీలో

యాదగిరిగుట్ట: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో నిజమైన రైతులకు అన్యాయం చేసిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిన భూములను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుందని ధ్వజమెత్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి, ఆలేరు

## దమ్ముంటే కబ్జా నిరూపించు..: హరీశ్‌రావు

**సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్**

**కబ్జాల చరిత్ర రేవంత్ కుటుంబీకులదే**

**ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలమని ధ్వజం**



### అదానీతో ఒక్క డీల్‌లోనే

## 1,750 కోట్లు

**ఐదేళ్లలో జగన్‌కు ఇంకెంత లంచం ముట్టిందో?**

**రాష్ట్రాన్ని అదానీకి బ్లాంక్ చెక్‌లా రాసిచ్చారు**

**ఇది రాష్ట్రానికి, వైఎస్ కుటుంబానికి అవమానం**

**కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేయాలి: షర్మిల**

# గడపగడపకూ 'ఏడాది విజయోత్సవాలు'

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో ఉపసంఘం సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, సీఎంవో అధికారులు పాల్గొన్నారు. వచ్చే నెల 9వ తేదీ వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేసింది.

**అన్ని మాధ్యమాల ద్వారా ప్రచారం: భట్టి**

డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ వివిధ శాఖల పరిధిలో అమలైన పథకాలు, కార్యక్రమాల గురించి ఆయా శాఖలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఇందుకోసం సోషల్ మీడియా సహా అన్ని మాధ్యమాలను ఉపయోగించుకోవాలని కోరారు. విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లో రైతు దినోత్సవంతోపాటు సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా లేజర్ షో, కార్నివాల్‌తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళల అభ్యున్నతి కోసం చేపట్టిన 70 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీల కల్పన, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ తదితర పథకాల గురించి మహిళలందరికీ తెలియజేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులకు సూచించారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అన్ని ఆర్టీసీ బస్సులపై ప్రజా ప్రభుత్వ పాలన విజయాలను తెలియజేసేలా ప్రకటనలు తయారు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల ఏర్పాటుపై పాఠశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. సీఎం చేతుల మీదుగా ఆరు పాలసీల విడుదలకు ఏర్పాట్లు: సీఎస్

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నర్సింగ్, పారా మెడికల్ కళాశాలలు, 200 విద్యుత్ సబ్‌స్టేషన్లు ప్రారంభిస్తున్నామని.. 9,007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని సీఎస్ శాంతికుమారి తెలిపారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆరు ప్రధాన పాలసీలను విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

# ధరణితో రైతులకు అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాలకు మల్లన్నసాగర్ నుంచి తాగునీటిని సరఫరా చేసేందుకు చేపట్టిన ప్రాజెక్టు కోసం యాదగిరిగుట్టలో నిర్మిస్తున్న మిషన్ భగీరథ పైలాన్ పనులకు శుక్రవారం మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు భారీగా కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు రైతుల భూములు అడుగుతుంటే బీఆర్ఎస్ నేతలు అడ్డుకొంటున్నారని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేదలకు పంచిన 20 వేల ఎకరాల భూములను బీఆర్ఎస్ పాలనలో కేవలం రూ.5 లక్షలు, రూ.6 లక్షలకు ఎకరం చొప్పున గుంజుకున్నారని ధ్వజమెత్తారు. నెల 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో రూ.2,000 కోట్లతో అభివృద్ధి పనులను ఉత్సవాల్లాగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**మేడిగడ్డలాగే బీఆర్ఎస్ సర్కారు కూలింది: కోమటిరెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే పడిపోతుందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని, వారికి మతి భ్రమించిందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ కూలినట్టే బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందని చురకలంటించారు. డిసెంబర్ 6వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లంల డిస్ట్రిబ్యూటరీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతకుముందు మంత్రులు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం పాల్గొన్నారు.

# ఖర్గే, రాహుల్‌కు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసులు

రూ. 100 కోట్ల పరువు నష్టం నోటీసులు ఎదుర్కోవాలంటూ ఆయన హెచ్చరించారు.ముంబైకి 60 కిలోమీటర్ల దూరంలోని పాల్ఘర్ జిల్లాలోని విరార్‌లోని ఓ హోటల్‌లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు బీజేపీ నేత రూ.5 కోట్లు పంపిణీ చేశారని బహుజన్ వికాస్ అఘాడీ (బీవీఏ) నాయకుడు హితేంద్ర ఠాకూర్ మంగళవారం ఆరోపించిన క్రమంలో తావ్డే లీగల్ నోటీసు ఇచ్చారు.ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను సుదీర్ఘ రాజకీయ జీవితంలో అలాంటి చర్యలకు ఎన్నడూ పాల్పడలేదు. ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నేతలు తన పరువుకు భంగం కలిగించి పార్టీని దెబ్బతీయాలని చూశారన్నారు. కాంగ్రెస్ నేతలు తనకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని.. లేకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాలి. అందుకోసమే ఈ నోటీసులు పంపాను" అంటూ తావ్డే మీడియాకు వెల్లడించారు.

# విజేతలెవరో...?

ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ పడిన రాహుల్ సోదరి ప్రియాంకాగాంధీ వాద్రా భవితవ్యం మరికొన్ని గంటల్లో తేటతెల్లం కానుంది. మహారాష్ట్ర, జార?ండ్‌తోపాటు ఉప ఎన్నికలు జరిగిన అసెంబ్లీ స్థానాలు, నాందేడ్, వయనాడ్ లోక్‌సభ స్థానాల్లో శనివారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. మహారాష్ట్రలో మొత్తం 288 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 288 అసెంబ్లీ స్థానాలుండగా, 4,136 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 145 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో మరోసారి మహాయుతి ప్రభుత్వమే ఏర్పాటయ్యే అవకాశం ఉందని సర్వేలు అంచనా వేసిన సంగతి తెలిసిందే. మొత్తం 81 శాసనసభ స్థానాలున్న జార?ండ్‌లో ఈసారి 1,211 మంది పోటీ చేశారు. జార?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) నేతృత్వంలోని 'ఇండియా' కూటమి, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే మధ్య అసలైన పోటీ నెలకొంది.

# దమ్ముంటే కబ్జా నిరూపించు..: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)




వట్‌పల్లి (అందోల్): రంగనాయక్ సాగర్ వద్ద ఇరిగేషన్ భూములను తాను ఆక్రమించలేదని, రైతుల వద్ద 13 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చెప్పారు. దమ్ముంటే కబ్జాలను నిరూపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. గురువారం అందోల్ మండల పరిధిలోని మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు విలేకరులతో మాట్లాడారు. పేదల భూములను, ప్రభుత్వ భూములను కబ్జా చేసే అలవాటు తమకు లేదని, అటువంటి చరిత్ర రేవంత్‌దేనన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించగా, పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాత్రం 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారని, దీంతో మిగతా 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దళారుల పాలైందని అన్నారు. ఈ సీజన్‌లో 40 నుంచి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే పరిస్థితిలేదన్నారు. బోనస్ మాట దేవుడెరుగు మద్దతు ధర కంటే రూ.500 తక్కువకు రైతులు ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, గిరిజనుల భుములను కంపెనీల పేరుమీద కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ ప్రశ్నించేవారి గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల అమలు జరిగేదాకా కేసీఆర్ నాయకత్వంలో ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, టీజీటీపీసీ మాజీ చైర్మన్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసిన

# వైకాపా పాలన

మళ్లీ ఎపిని గాడిలో పెట్టేందుకు నానా అగచాట్లు పడుతున్నామని శాసనసభ సమావేశాల్లో ఆయన వెల్లడించారు. 'జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా చూస్తాం. అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం' అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబుఅన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభ లో 'స్వర్ణాంధ్ర-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. 'వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం. బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్-2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎకానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి.

## అదానీతో ఒక్క డీల్‌లోనే

# 1,750 కోట్లు

హైదరాబాద్: 'అదానీతో చేసుకున్న ఒక్క డీల్‌లోనే జగన్‌కు రూ.1,750 కోట్ల లంచం ముట్టింది. గత ఐదేళ్లలో అదానీతో ఆయన ఎన్నో ఒప్పందాలు చేసుకున్నారు. వాటన్నింటికీ కలిపి ఇంకెంత లంచం ముట్టి ఉంటుంది?' అంటూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. హైదరాబాద్ లోటస్ పాండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రాన్ని అదానీకి బ్లాంక్ చెక్కులాగా జగన్ రాసిచ్చారని, ఆంధ్రప్రదేశ్‌ను అదానీప్రదేశ్‌గా మార్చేశారని ధ్వజమెత్తారు. ఇది రాష్ట్రానికే కాకుండా.. వైఎసఆర్ కుటుంబానికీ అవమానమని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అదానీతో జగన్ చేసుకున్న ఒప్పందాలన్నింటినీ సమీక్షించాలని, వాటిపైన విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబును ఆమె డిమాండ్ చేశారు. సోలార్ విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి అదానీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, ఆయన కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. అదానీ, జగన్ లంచాల బాగోతంపై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందని, ఇది దేశానికి, రాష్ట్రానికి, వైఎసఆర్ కుటుంబానికీ అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ దేశం పరువు తీస్తే.. జగన్ రాష్ట్రం పరువు తీశారని మండిపడ్డారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందంతో జగన్‌కు రూ.1,750 కోట్ల లంచం వస్తే.. రాష్ట్ర ప్రజలపైన మాత్రం సర్దుబాటు చార్జీల పేరుతో రూ.17 వేల కోట్ల భారం పడిందని, ఈ ఒప్పందం చేసుకున్నప్పుడు జగన్‌కు రాష్ట్ర ప్రయోజనాలు గుర్తురాలేదా? అని షర్మిల నిలదీశారు. 'ఇదే అదానీ గుజరాత్‌లో యూనిట్ విద్యుత్తు రూ.1.99 చొప్పున ఇచ్చేలా అగ్రిమెంట్ చేసుకుంటే.. ఏపీతో మాత్రం రూ.2.49కి ఇచ్చేలా ఒప్పదం చేసుకున్నారు. ఈ లెక్కన 25ఏళ్ల ఒప్పందంతో ప్రజలపై పడే భారం రూ.లక్ష కోట్లు. లంచం కోసం డిస్కామ్‌లను, ఏపీ ప్రజలను తాకట్టు పెట్టేందుకు సిద్ధపడిన జగన్‌కు ఎక్కడుంది క్రెడిబిలిటీ?' అని షర్మిల ప్రశ్నించారు. 'గంగవరం పోర్టుకు సంబంధించి రూ.9వేల కోట్ల విలువజేసే ప్రభుత్వ పది శాతం వాటాను కేవలం రూ.640 కోట్లకు అదానీకి కట్టబెట్టారు. కృష్ణపట్నం పోర్టును బెదిరించి అదానీకి ఇప్పించారు.

# విజయవాడ, విశాఖ మెట్రో డీపీఆర్‌కు ఆమోదం



విజయవాడ/అమరావతి: విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుల పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. తొలిదశ పనులు చేపట్టడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విజయ వాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టుల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలకు కూడా సర్కారు ఆమోదముద్ర వేసింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కేంద్రానికి పంపించింది. ఏపీ మెట్రోరైల్ ప్రాజెక్టుల రెండింటిలో ఒకటి రాష్ట్ర విభజన చట్టాన్ని అనుసరించి నూరుశాతం ఖర్చు భరించేలా, రెండోది నూతన మెట్రో పాలసీలో భాగంగా కేంద్రం పొందుపరిచిన కీలకమైన 'క్లాజ్'ను ప్రాతిపదికగా తీసుకుని పూర్తి ఖర్చు భరించేలా ఈ ప్రతిపాదనలు సిద్ధం చేశారు.రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను తీసుకొచ్చింది.దీనిలోని 13వ సెక్షన్‌లో విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం పూర్తి సహకారాన్ని అందిస్తానని పేర్కొంది. దీని ప్రకారం నిధులను నూరుశాతం కేంద్రమే భరించాలి. ఇక నూతన మెట్రో పాలసీలో రాష్ట్రాల్లోని ఏ నగరంలో అయినా అవసరమని భావిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండానే కేంద్రం మెట్రో ప్రాజెక్టులను నిర్మించే అవకాశం ఉంటుంది. దీనికి నూరుశాతం నిధులను కేంద్రమే భరిస్తుంది. 40 లక్షల జనాభా కలిగిన విశాఖ నగరంలో మెట్రో ఏర్పాటును కేంద్రం ప్రత్యేకంగా తీసుకోవచ్చు. ఈ రెండు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని విజయవాడ, విశాఖ మెట్రోల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రతిపాదనలను రూపొందించారు. దీని ఫలితంగా రెండు మెట్రో ప్రాజెక్టుల పూర్తి ఖర్చు 42,362 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వానికి తగ్గనుంది. కేంద్రం నుంచి అనుమతులు రాగానే తొలిదశ మెట్రో పనులు ప్రారంభించటానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ సిద్ధంగా ఉంది. కారిడార్-1లో భాగంగా విజయవాడలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్(పీఎన్‌బీఎస్) నుంచి గన్నవరం వరకు 25.95, కారిడార్-2లో పీఎన్‌బీఎస్ నుంచి బందరు రోడ్డు మీదుగా పెనమలూరు వరకు 12.45, చొప్పున మొత్తంగా 38.40 కిలోమీటర్ల మేరకు పనులు చేపట్టాలని భావిస్తోంది. విశాఖపట్నంలో కారిడార్-1లో భాగంగా స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34.40, కారిడార్-2లో గురుద్వార్ నుంచి పాత పోస్టాఫీసు వరకు 5.07, కారిడార్-3లో తాటిచెట్లపాలెం నుంచి చిన వాల్తేరు వరకు 6.75 కిలోమీటర్ల చొప్పున మొత్తం 46.23 కిలోమీటర్ల మేర తొలిదశ పనులు చేపట్టనుంది. కేంద్రం నుంచి అనుమతులు రాగానే, విజయవాడ, విశాఖ నగరాల్లో ఎంఏయూడీ, కార్పొరేషన్, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలతో కమిటీలు ఏర్పాటు చేస్తారు. కారిడార్ల మార్గంలో ఆయా శాఖలు తక్షణం చేయాల్సిన పనులకు సంబంధించి చర్చిస్తారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం ఆయా శాఖలు పనులు ప్రారంభిస్తాయి. భూసేకరణ ప్రతిపాదనలు గతంలోవే కాబట్టి.. మెట్రో స్టేషన్లకు సేకరణ పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. సెంట్రల్ డివైడర్ పైపిల్లర్ల పనులకు ఇబ్బందులు లేవు కాబట్టి.. భూసేకరణ జరిగే వరకు వేచి చూడకుండా, టెండర్లు పిలిచి పనులు అప్పగించనున్నారు.



## ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజును కలిసిన పామిడి టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్ నవంబర్ 22 ( పామిడి )

నూతనంగా ఎన్నికైన ఏపీఎస్ఆర్టీసీ కడప రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ప్రమాణ స్వీకారం సందర్బంగా పూల నాగరాజుని అనంతపురం పట్టణం లో వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల నాగరాజుకి శుభాకాంక్షలు తెలియజేసిన పామిడి టీడీపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, మాజీ ఎంపీటీసీ నల్లబోతుల శ్రీనివాసులు, సీనియర్ నాయకుడు హమాలీ గోపాల్, సుంకప్ప టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## లక్కిరెడ్డిపల్లి నవ్యాంధ్ర బలిజ సంఘం కార్తీక వన సమారాధన, మరియు వనభోజన కార్యక్రమం

### సుగవాసి ప్రసాద్ బాబు ఆహ్వాన పత్రిక అందించిన కమిటీ సభ్యులు

లక్కడిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 22


లక్కిరెడ్డిపల్లె రాయచోటి రోడ్డు దాసిరెడ్డి మిట్ట మర్రిచెట్టు వద్ద మామిడి వనంలో 24వ తేదీ ఆదివారం జరగబోయే కార్తీక వన సమారాధన మరియు వనభోజన కార్యక్రమాలకు, ముఖ్య అతిథిగా రావాలని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబును కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగినది ఆహ్వానాన్ని మన్నించి ఆయన కచ్చితంగా వస్తానని కమిటీ సభ్యులకు తెలియజేస్తూ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది వన భోజనం కార్యక్రమానికి 2500 నుంచి 3000 మంది వస్తారని తెలుసుకొని భోజనానికి అయ్యే ఖర్చు నేను భరిస్తానని ఆయన కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగింది అందుకు కమిటీ సభ్యులు, తన సామాజిక వర్గం పైన ఉన్న అభిమానానికి హర్షాన్ని వ్యక్తం చేశారు

## నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రోడ్లు నిర్మాణం చేపట్టడమే మా లక్ష్యం - టీడిపి యువ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి



చిన్నమండెం- జనసముద్రం దినపత్రిక నవంబర్ 22

చిన్నమండెం మండలము, వండాడిగ్రామం,గొర్లముదివేడు నుండి తూర్పుపల్లి వరకు కోటి రూపాయల పైన నిధులతో దాదాపు 1.65 కిలోమీటర్లు బిటీ రోడ్డు నిర్మాణం పనులు ఇప్పటికే ప్రారంభం అయినాయి శుక్రవారం ఉదయం టీడీపీ యువ నాయ కులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి రోడ్లను పరిశీలించారు ,వారు ఈ సంధర్బంగా మాట్లడుతూ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ కొద్ది నెలలు అయినప్పటికీ నియోజవర్గంలో ప్రతి మండలంలో దాదాపుగా రెండు కోట్లకు పైగా సిమెంట్ రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరిగింది అలాగే ఇప్పుడు ప్రతి మండలంలో దాదాపుగా మూడు నుంచి నాలుగు కోటకు పైన మట్టి రోడ్ల నిర్మాణాలు కూడా చేయబడుతున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు అలాగే భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు సైతం సిమెంట్ రోడ్డు మరియు మట్టి రోడ్డు నిర్మాణాలు చేపట్టి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తామని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు పేర్కొన్నారు



## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి జిల్లాలో 5 రోజుల శిక్షణ కార్యక్రమం

రాయచోటి-జనసముద్రం దినపత్రిక నవంబర్ 22రాయచోటి జిల్లా కేంద్రంలో నవంబర్ 13వ తేదీ నుంచి 5 రోజులు శిక్షణ తరుగుతలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ గారు ప్రారంభించారు , జిల్లా లోని ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులు అందరూ తప్పకుండా ఈ పంట లో నమోదు చేసుకోవాలని అలానే బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయ కరువు నివారణ మోడల్ లను అవలంబించాలి అని రైతులందరితో ఈ మోడల్ వేయించే దిశగా సిబ్బంది అందరూ కూడా కృషి చేయాలని తెలియజేశారు డిపిఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒకరు రైతులతో ప్రకృతి వ్యవసాయంలో భాగమైనటువంటి ఘనజీవామృతం ద్రవ జీవామృతం జీవ ఉత్పేరకాలు ఎక్కువ మోతాదులో తయారు చేయించి వారి సాగుకు వినియోగించుకోవాలని తెలియజేశారు అలాగేజిల్లా లోనీ 30 మండల నుంచి 50 మంది కేడర్ లను మొత్తం 8 బ్యాచెస్ గా నిర్యాయించి మొదటి బ్యాచ్ ను బుధవారం ప్రారంభించారు ప్రకృతి వ్యవసాయ పథక మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని కేడర్ వారికి ఇది ఒక్క చక్కని అవకాశం అని అందరూ బాగా ప్రకృతి వ్యవసాయ%శీ% లో వున్న విజ్ఞానాని పొందాలని సూచించారు, ఇందులో ఏం టి యూనిట్ ఇన్చార్జి ఐసీఆర్ పి డిపిఎం ఆఫీసు సిబ్బంది. పవన్ కుమార్ .మానస. చిరంజీవి .యశోద. లోకేష్ .వెంకటరమణ అపర్ణ .యమునా. తదితరులు పాల్గొన్నారు

# వేగం, నాణ్యత, నిష్పక్షపాతంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

### రెవెన్యూ సర్వీసులలో బియాండ్ ఎస్ఎల్ఏ దాటరాదు

### విద్యార్థుల అపార్ ఐడి కోసం నోటరీ కోరవద్దు

### హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతంగా పూర్తి చేయాలి

### ఇండ్ల నిర్మాణంలో దశల వారీ ప్రగతి సాధించాలి

### ఎన్పిసిఐ లో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తప్పనిసరిగా చేయాలి

### లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చూపరాదు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



సుండుపల్లి , వీరబల్లి-జనసముద్రం దినపత్రిక నవంబరు 22వేగం, నాణ్యత, నిష్పక్షపాతం మరియు చట్ట ప్రకారం పిజిఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సుండుపల్లి మరియు వీరబల్లి ఎంపీడీవో కార్యాలయాలలో... సీఎంఓ, పిజిఆర్ఎస్ దరఖాస్తులు, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్, ఇండ్ల నిర్మాణ ప్రగతి, ఎన్పిసిఐ లో బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ అంశాలలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డిటీలు, వీఆర్వోలు, గ్రామ మరియు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, ఇతర మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఆయా అంశాలలో ప్రగతి బాగానే ఉందని అధికారులను కలెక్టర్ అభినందించారు. లక్ష్యాలలో మరింత మెరుగైన సాధనకు కృషి చేయాలని సూచించారు.సీఎంఓ, పి జి ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం:ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రివర్యులు సూచించిన విధంగా ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా, నాణ్యతగా చట్ట ప్రకారం నిష్పక్షపాతంగా పరిష్కరించాలి. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం మరియు పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులపై అదే రోజు లేదా మరుసటి రోజు క్షేత్రస్థాయిలో అర్జీదారులను కలిసి ఖచ్చితమైన విచారణ చెయ్యాలి. పిటిషనర్ తో విఆర్ఓ, ఆర్ఐ, తాసిల్దారు తప్పనిసరిగా మాట్లాడాలి. ఏదైనా అంశంలో నోటీస్ ఇవ్వాల్సి ఉంటే చట్టప్రకారం నోటీసు ఇచ్చి గడువు దాటిన వెంటనే దాని పరిష్కారానికి కృషి చేయాలి. రెవిన్యూ సర్వీసులు ఒక్కటి కూడా బియాండ్ ఎస్ఎల్ఏ పరిధి దాటరాదు. చుక్కల భూములు ఇనాం భూములు ఫ్రీ హెూల్డ్ రిజిస్ట్రేషన్ పరిశీలన వేగంగా, పారదర్శకంగా పక్కాగా విచారణ చేసి పరిష్కరించాలి. ఏదైనా తిరస్కరిస్తే అందుకు సంబంధించి సరైన కారణాలు పేర్కొనాలి. ఏదైనా భూముల సర్వే కొరకు దరఖాస్తులు అందితే... ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు పోరంబోకు తదితరాలకు ఉచితంగా సర్వే చేయాలి. పట్టా భూములు, ప్రైవేట్ భూములకు సంబంధించి ఎఫ్ లైన్ దరఖాస్తు ఫీజు కట్టించి నిర్ణీత కాల పరిధిలోగా సర్వే పూర్తి చేయాలన్నారు. అపార్ ఐడి కొరకు నోటరీ అడగవద్దుఅపార్ ఐడి జనరేషన్ ను వందశాతం పూర్తి చేయాలి. ఇందుకోసం విద్యార్థుల ఆధార్ నెంబరు, ఆధార్ నందలి పుట్టిన తేదీ, స్కూల్ రికార్డులో ఉన్న పుట్టిన తేదీ మ్యాచ్ అయితే అపార్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. వీఆర్వో మరియు పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కాలేజీ మరియు స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలి. ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి ఐడి లేదో వివరాలు తెలుసుకొని, ఎవరికైనా డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకపోతే... అలాంటివారికి స్వీయ ధ్రువీకరణ పత్రం మరియు స్కూల్ రికార్డును అనుసరించి పంచాయతీ సెక్రటరీలు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలి. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలి. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ఎంలు, ఎంఈఓలు పంచాయతీ సెక్రెటరీ వీఆర్వో తాసిల్దార్లు, ఎంపీడీఓలతో పూర్తిగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పటిష్టంగా హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయాలిహౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ లో ప్రగతి బాగానే ఉందన్నారు. బిఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సి వారీగా ఇళ్ల ప్రగతిని సమీక్షించారు. ప్రతివారం స్టేజి వారీగా ప్రగతి సాధించాలన్నారు. గృహ నిర్మాణ ప్రగతి పై రెండు రోజులకు ఒకసారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షించాలని ఎంపీడీవోకు సూచించారు. ఇల్లు నిర్మించుకోవడంలో ఎవరికైనా ఆర్థిక సమస్య ఉంటే.. మహిళా సంఘాలలో వారికి రుణాలు ఇప్పించాలన్నారు. ఒకవేళ ఇప్పటికే రుణం పొంది ఉంటే అర్హత మేరకు మరలా రుణం ఇప్పించేందుకు కృషి చేయాలి. ఇండ్లన్నింటిని త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఎవరైనా లబ్ధిదారుకు ఇదివరకే ఇండ్లు ఉండి మరలా స్థలం పొంది ఇల్లు కట్టకుండా ఉంటే పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏపిఎం, వీఆర్వో క్షేత్రస్థాయిలో తగు విచారణ చేసి సరైన ఆధారాలతో నివేదిక సమర్పించిన పిదప సదరు పట్టాను రద్దు చేయాలని తాసిల్దార్ కు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సిమెంటు స్టీల్ సమస్య లేదని.. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని సూచించారు. బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింకేజీ నూరు శాతంతప్పనిసరిగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఇసుక ఉచితంప్రజలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తోంది. ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లలో అవసరం మేరకు ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఎక్కడైనా ఇసుక రీచులలో మిషన్లు, జేసిబి లు పెడితే వాటిని సీజ్ చేసి... అధిక మొత్తంలో పెనాల్టీలు విధించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగలో చేపట్టిన పనులన్నింటినీ వేగవంతంగా 100 శాతం గ్రౌండింగ్ పూర్తి చేసి.. సంక్రాంతి లోగా నాణ్యతగా పనులన్నింటినీ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాలలో మంజూరైన పనులు ఎన్ని, ఎన్ని పనులు పూర్తి చేశారు, మిగిలినవి ఎన్ని ఏ దశలో ఉన్నాయన్న వివరాలపై సమీక్షించారు. లక్ష్యాలను చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా పూర్తిచేసి... ప్రభుత్వానికి, జిల్లాకు మరియు మండలానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు. మెనూ నాణ్యతగా, రుచికరంగా ఉండాలిసమీక్ష సమావేశం అనంతరం టి సుండుపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. నేటి మెనూ ఎలా ఉంది?... మెనూలో ఏ పదార్థాలు ఉన్నాయి? వాటి నాణ్యత గురించి కలెక్టర్ పరిశీలించారు. భోజన నాణ్యత పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అక్కడి పిల్లలకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. అలాగే అక్కడి ఆవరణలో గల అంగన్వాడి కేంద్రాన్ని కూడా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పిల్లల హాజరును పరిశీలించారు. పిల్లలతో సంభాషించి మిఠాయిలు పంచిపెట్టారు. కేంద్రంలోని సమస్యలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పటిష్టంగా అంగన్వాడి కేంద్రం నిర్వహించాలని టీచరు ఆయాలకు సూచించారు.పిజిఆర్ఎస్ లో వచ్చిన భూ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్వీరబల్లి మండలం తాటిగుంటపల్లె గ్రామం ఎంపీపీ స్కూల్ సమీపంలో ప్రవేట్ పట్టా భూమి సమస్య గురించి పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. అది ప్రైవేటు భూమి పట్టా అయినందున అన్నదమ్ములు అందరు కలిసి కూర్చొని భాగ పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఇందుకు రెవిన్యూ పరంగా తమ వద్ద ఉన్న రికార్డులను లబ్ధిదారుకు అందజేయాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు.పల్లె పండుగ... రోడ్లను నాణ్యతగా నిర్మించాలిపల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా... మట్లి తోగటపల్లిలో చేపట్టిన 95 మీటర్ల పొడవు మూడు మీటర్ల వెడల్పుతో రూ.3.2 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. పని ఎప్పటిలోగా పూర్తవుతుందని కలెక్టర్ ప్రశ్నించగా... దాదాపు 90 శాతం మేర పని పూర్తయిందని మరో రెండు మూడు రోజుల్లో మొత్తం పని పూర్తవుతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. నాణ్యతలో రాజీ పడకుండా వేగంగా పని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డ్వామా, హౌసింగ్ పీడీలు వెంకటరత్నం, శివయ్య, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈవోలు, హౌసింగ్ ఏఈలు, డీటీలు, ఆర్ఐలు, వీఆర్వోలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి జిల్లాలో 5 రోజుల శిక్షణ కార్యక్రమం

రాయచోటి-జనసముద్రం దినపత్రిక నవంబర్ 22

రాయచోటి జిల్లా కేంద్రంలో నవంబర్ 13వ తేదీ నుంచి 5 రోజులు శిక్షణ తరుగుతలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ గారు ప్రారంభించారు , జిల్లా లోని ప్రకృతి వ్యవసాయ చేస్తున్న రైతులు అందరూ తప్పకుండా ఈ పంట లో నమోదు చేసుకోవాలని అలానే బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయ కరువు నివారణ మోడల్ లను అవలంబించాలి అని రైతులందరితో ఈ మోడల్ వేయించే దిశగా సిబ్బంది అందరూ కూడా కృషి చేయాలని తెలియజేశారు డిపిఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒకరు రైతులతో ప్రకృతి వ్యవసాయంలో భాగమైనటువంటి ఘనజీవామృతం ద్రవ జీవామృతం జీవ ఉత్పేరకాలు ఎక్కువ మోతాదులో తయారు చేయించి వారి సాగుకు వినియోగించుకోవాలని తెలియజేశారు అలాగేజిల్లా లోనీ 30 మండల నుంచి 50 మంది కేడర్ లను మొత్తం 8 బ్యాచెస్ గా నిర్యాయించి మొదటి బ్యాచ్ ను బుధవారం ప్రారంభించారు ప్రకృతి వ్యవసాయ పథక మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని కేడర్ వారికి ఇది ఒక్క చక్కని అవకాశం అని అందూ బాగా ప్రకృతి వ్యవసాయ%శీ% లో వున్న విజ్ఞానాని పొందాలని సూచించారు, ఇందులో ఏం



టి యూనిట్ ఇన్చార్జి ఐసీఆర్ పి డిపిఎం ఆఫీసు సిబ్బంది. పవన్ కుమార్ .మానస. చిరంజీవి .యశోద. లోకేష్ .వెంకటరమణ అపర్ణ .యమునా. తదితరులు పాల్గొన్నారు



## వెలుగు ఆఫీసులో లైవ్ స్టాక్ ఏడవ వార్షికోత్సవ మహాసభలు

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక మండలంలోని వెలుగు ఆఫీస్ లో లైవ్ స్టాక్ ఏడవ వార్షికోత్సవ మహాసభలు నిర్వహించడం జరిగినది. కాటమరాయుడు గొర్రెల మేకల ఉత్పత్తిదారుల సంఘం జనరల్ సభ్య సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఏపిఎం గుడిమెట్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు మహిళలకే కాదు మగవాళ్ళు కూడా గ్రూపులు ఏర్పాటు చేయుటకు అవకాశ కల్పించాలని తెలియజేశారు. రాబోయే రోజుల్లో మల్టీక్రాప్ పంటలు పండించాలని అలాగే గొర్రెల మేకలు కోళ్ళు చేపల పెంపకం ఇవన్నీ కూడా రైతు యొక్క ఉత్పత్తి సంఘాలు నిర్వహించుకున్నట్లయితే మంచి ఆవే ఎంచుకోవటం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక వెటర్నరీ డాక్టర్ కరిష్మా హాజరయ్యారు. అవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాల లాభను మగవాళ్ళకి కూడా గొర్రెలు మేకలు ఉన్నటువంటి వాళ్లకి గ్రూపులుగా చేసి బ్యాంకులో అకౌంట్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి గాని బ్యాంకు నుంచి గాని లోన్లు సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగినది. మండల టిడిపి అధ్యక్షులు మరియు మాజీ ఎంపీపీ నాగులపాటి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ లోను తీసుకున్న ప్రతి రూపాయి సక్రమంలో చెల్లించి ప్రభుత్వం ఇచ్చే రాయితీని పొందుకోవాలంటే ప్రతి నెల రికవరీ చెల్లించాలని తెలియజేశారు. అకౌంటెంట్ అనూష 2023,24 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు వివరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా పల్లె మహేందర్ దేవ్, ఉపాధ్యక్షులుగా మడ మంచు పోలరాజు సెక్రటరీగా మడమంచు కొండ గురువయ్య జాయింట్ సెక్రెటరీగా మురికిపూడి పోలయ్య కోశాధికారిగా మురికిపూడి వినయ్ కుమార్ నూతన కమిటీ ఈసీ ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిసి ప్రసన్న మోహన్ కోటేశ్వరరావు ఎఫ్ఎం వెంకట్రావు ఆనంద్ అకౌంటెంట్లు ప్రిస్కిల్లా నిర్మలమ్మ మోడీ వెంకటేశ్వర్లు కమ్మ తోటి సుబ్బయ్య అశోక్ మేకల యోహన్ డేవిడ్సన్ చెంచయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేసిన ఇన్ ఛార్జ్ తాహసిల్దార్ కె. పుల్లారావు



జనసముద్రం న్యూస్ కారంపూడి నవంబర్ 22.విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఇన్ ఛార్జ్ తాహసిల్దార్ పుల్లారావు అన్నారు. తనిఖీల్లో భాగంగా కారంపూడి పట్టణంలోని స్థానిక బీసీ హాస్టలను బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం పుల్లారావు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వసతులు సక్రంగా నిర్వర్తించాలని అయన అన్నారు. విద్యార్థులు బాగా చదివి.. ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కారంపూడి విఆర్ఓ దాసు పాల్గొన్నారు.




## ఏపీ జెన్కో ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, నవంబర్ 22.

స్థానిక ఏపీ జెన్కో ఆధ్వర్యంలో శుక్రవారం విజయపురిసౌత్ లోని జెన్కో క్వాటర్స్ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఆర్థోపెడిక్ డా.హరికృష్ణ ఆధ్వర్యంలో 70 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఈ ఈ అప్పాజీ మాట్లాడుతూ విజయవాడ కు చెందిన భవ్య హెల్త్ సర్వీసెస్ సహకారంతో ఏపీ జెన్కో ఉద్యోగులు,స్థానికుల కోసం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు పేర్కొన్నారు.డి ఈ రాజారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పైన కూడా శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో డా.రేవంత్,ఏ ఈ రేవతి,మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మనూరు శ్రీనివాసులు కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గుత్తి ఎస్ఎమ్. భాష



జనసముద్రం న్యూస్ నవంబర్ 22 ( గుత్తి )

గుంతకల్ నియోజకవర్గం, శాసనసభ్యులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రెండవ సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా ఆయనకి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరిగింది. ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాజు, ల్యాబ్ లక్ష్మీనారాయణ రెడ్డి, గుత్తి 17వ వార్డు ఇంచార్జ్ ఎస్ ఎం భాష, ఆర్.ఎం.పి డాక్టర్ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు గుజిరి మున్న, ఎంగిలిబండ ఏకాంతం, ఎంగిలిబండ చంద్రపాల్, తదితరులు పాల్గొన్నారు.



పామిడి మండల పరధి లో ఉన్నటువంటి ఎద్దులపల్లి గ్రామపంచాయతీ నందు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలు మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కత్రిమల ప్రభాకర్ చౌదరి, గౌస్ పీరా, జింకల సంజీవ వెంకటరామిరెడ్డి, సుంకప్ప, నల్లబోతుల శీనా, హమాలీ గోపాల్ ఈడిగ వెంకటనారాయణ, ఇమాములు, జయరాముడు, శివ, మంగల తిప్పయ్య, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## తేజస్వి పొడపాటి ని మర్యాదపూర్వకంగా కలిసిన తరుణ్.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్. 22.

హరిత బెర్మ్ పార్క్, భవానిపురం, విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్ ఛైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తేజస్వి పొడపాటి ని శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ టీపీడబ్ల్యు ప్రెసిడెంట్ వేగే వెంకట్ తరుణ్ మరియు గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గ టీపీడబ్ల్యూ వైస్ ప్రెసిడెంట్ సతీష్ బాబు



## ఈ సంత్సరం పత్తి రైతు లను కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వలు గిట్టు భాటు ధర కింటాకు 8,500 ఇచ్చి ఆదుకోవాలి

దొనకొండ నవంబర్ 22 జన సముద్రం:మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులు చిరుపల్లి అంజయ్య డిమాండ్ చేసి నారు. ఈరోజు దొనకొండ మండలం దొండపాడు, ఆరేళ్ళపాడు, వెంకటాపురం పత్తి పంట పోలంలో పత్తి రైతు ఆయిన దొండపాడు కేశమ్మ, కంబంపాటి హనుమంత్, సుబ్బయ్య తో మాట్లాడినపుడు పత్తి పంట వెసిన రెండు నెలలు పంటకు అవసరం ఆయినంతా వర్షాలు లేక, పంట గూడ, పూత ధశలో ఆధిక వర్షం పడి పూత, గూడ రాలిపోయినాది, ఆందువలన 1 ఏకరాకు 4నుండి 5కింటాలు పత్తి వచ్చింది. కింటా పత్తి ధర 5000 నుండి 5500 వరకు ధరకు ఆడుగుచున్నారు ఆయితే రైతు 1ఏకరాకు ఖర్చు పెట్టింది1. పశువుల ఏరువు 1.ట్రాక్టర్ 5000.,2.టాక్టర్ తో ధుఖ1ఏకారకు 2,200., 3.గోర్రు, గుంతఖ సేద్యం 4%ఇ 800= %3, 200., 4.పత్తివిత్తనాలు ప్యాకేట్లు4 %ఇ?800=%3200.5.కలుపు మొక్కలు తీసినం దు కు కూలిలు 10%ఇ 350=% 3500.,6.గ్రోమోర్ రసాయనిక బలం మందు 1%ఇ1750 =%1750., 7.పురుగు నీళ్ళ మం దులు 4సార్లు స్పేరే చేసినందుకు 2,500.,8. పత్తి తీసినందుకు కూలీలు కింటాకు 2,000% ఇ%5.9.ఆధనపు ఖర్చులు500. ,కింటాలకు= 10000 పై వీదంగా లెక్క ఏకార కు సోంతభూమి ఉన్న రైతు ఖర్చు మొత్తం 31,850,ంకౌలు రైతుకు ఆదనపు కౌలు ఖరుచ్చ10,000=41,850, పంటలో రైతు పడిన శ్రమకు 6 గాను 10000 ఎకరాకు ఖర్చు మొత్తం 41850 కౌలు రైతుకు 51850 ఆందువలన ఈ సంవత్సరం పత్తి రైతు కు కనిసం కింటాకు8,500మద్దత్తు ధరను కేంద్ర, రాష్ట ప్రభుత్వలు కలిపించి, ప్రభుత్వ పత్తి కోనుగోలు కేంద్ర లను సి. సి. తెరచి రైతుల వద్ద నుండి 8,500లకు ప్రభుత్వమే కోని పత్తి రైతులను ఆదుకోవాలి

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

## సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 22 సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని రామాపురం ( కట్టకొమ్ముగూడెం ) గ్రామంలో ఏర్పాటు చేసిన. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వంసం చేయడం దురదృష్టకరమని. ఇలాంటి దుక్షర్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు తదుపరి మాట్లాడుతూ. పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా పేరుగాంచి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు. ముఖ్యంగా యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిన అనితర సాధ్యులని. సినీ రంగంలో ఎన్నో సాంఘిక పౌరాణిక జానపద చిత్రాలలో నటించిన కళామతల్లి ముద్దుబిడ్డ. రాముడిగా శ్రీకృష్ణుడిగా ఏ పాత్రలోనైనా. ఒదిగిపోయే కళామతల్లి ముద్దుబిడ్డ. తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొంటున్న. గొప్ప నటుడుగా రాజకీయవేత్తగా పేరు ప్రఖ్యాతులుగాంచిన గొప్ప నేతని. యుగ పురుషుడిగా ఆరాదింప బడుతున్న గొప్ప వ్యక్తి అని తెలుగుజాతి కీర్తిని ఔన్నత్యాన్ని తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశం నలుమూలల వ్యాపింపజేసి తెలుగు వారికంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని. ధ్వంసం చేయడం అనేది హేయమైన చర్య అన్న



విగ్రహం పై దాడి అంటే. తెలుగు వారి ఆత్మ గౌరవం పై దాడి అన్నట్లే అని ఆయన అబిమానుల మనోభావాలను దెబ్బ తీసినట్లేనని ఇలాంటి వికృత చేష్టలు విడనాడాలని ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘ విద్రోహ చర్యలను ఖండిస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలి. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ పార్టీలకు రాజకీయాలకతీతంగా ఖండించాలి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను సాధ్యమైనంత త్వరగా గుర్తించి వారిని. చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

## రోగుల ఫైల్ (కే షీట్)లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

జనసముద్రం న్యూస్ :నవంబర్ 22 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరీ భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్ లను తయారు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గత 4 నెలల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు , డెంటల్ శస్త్రచికిత్సలు,స్కానింగ్ సేవలు చిన్నపిల్లల వైద్యం ఔట్ పేషెంట్ మరియు ఇన్పేషెంట్ సేవలు,కంటి శస్త్ర చికిత్సలు, టీ - హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ఇన్ పేషెంట్ రోగుల రికార్డు నిర్వహణకు



ఉపయోగపడే విధంగా ఫైళ్లను తయారు చేసినందుకు సూపరింటెండెంట్ నీ మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మరింత మెరుగైన వైద్య చికిత్సల అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు డాక్టర్ వాసు దేవరెడ్డి డాక్టర్ స్రవంతి ,డాక్టర్ భార్గవి పాల్గొన్నారు.

# భి ఆర్ ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో అభివృద్ధి శూన్యం

## బీఆర్ఎస్ కు హెచ్చరిక. నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా

## కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధిబీఃబీఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని భువనగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేకనే లేనిపోని అబద్ధాల మాటలు మాట్లాడుతున్నారన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజల నుండి ఓట్లను దండుకోవడానికి బీఆర్ఎస్ అభివృద్ధి పనులు అంటూ కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ వచ్చిన కొద్ది కాలంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని రంగాల



అభివృద్ధికి నిధులు తీసుకువస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బునాది గాని కాలువకు 219 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయించి, గెలిచిన 10 నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నియోజకవర్గానికి తీసుకువచ్చి చిరకాల కోరిక అయిన మూసి ప్రక్షాళన కు ముందడుగు వేయించిన ఘనత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో ముందడుగు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ పాశంశివానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి, నానం కృష్ణ గౌడ్, కనుకుంట్ల బాబురావు, నరాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంచినీటి సమస్యలు మెరుగుపరచాలని వినతి

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 22: గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో మంచినీటి సమస్యను మెరుగుపరచాలని కోరుతూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు. ఖైరతాబాద్ లోని జలమండలి ఎండి అశోక్ రెడ్డిని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కలిశారు అలాగే స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు మారేడ్పల్లి జిఎం వినోద్ కుమార్ ను నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, హిల్ టాప్ కాలనీ, రామాంజనేయ నగర్, బిహారి బస్తీ, తదితర ప్రాంతాలలో వారానికి ఒకసారి మంచినీటి సరఫరా అవుతుందని దానివల్ల గుక్కెడు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనికి స్పందించిన ఖైరతాబాద్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి, అలాగే మారేడ్పల్లి జిఎం వినోద్ కుమార్, డీజీఎం విద్యాసాగర్లు ఒక వారం రోజులలో మంచినీటి ఎద్దడిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు మహిళా నాయకురాలు మరియు బస్తివాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతం చేయాలి:ఆత్రం సుగుణక్క



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ నవంబర్ 22కాంగ్రెస్ ప్రభుత్వమేర్పడిన తొలి ఏడాదిలో సాధించిన విజయాలు,చేపట్టిన కార్యక్రమాలు,వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన %-% ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆపార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న అభి వృద్ధిపనులు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన గార్యంటీపథకాలైన మహాలక్ష్మి, మహిళ లకు ఉచితబస్సు, గృహజ్యోతి, చేయూత పెన్షన్, రైతు రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగ నియమకా లపై పార్టీ శ్రేణులు గ్రామ గ్రామానికి వెళ్లి ఉద్యోగులు, ప్రజా ప్రతి నిధులు, మహిళాసంఘాల సభ్యులతో కలిసి ప్రజాపాలన విజియోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.



## ఘనంగా సన్మానించిన శంకర్ గౌడ్

జన సముద్రం దినపత్రిక మంచిర్యాల జిల్లా ప్రతినిధి, దాసరి శ్రీనివాస్, నవంబర్ 22, మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్ శుక్రవారం రోజున పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని తన ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ సంఘం మోకు దెబ్బ రాష్ట్ర నాయకులుగా గౌడ కుల సంఘానికి చెందిన పలు సమస్యలు విన్నవిస్తూ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరమన్నారు. చెన్నూరు బెల్లంపల్లి నియోజక వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న వినోద్, వివేక్, ఎమ్మెల్యే లకి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు తన వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 23,నవంబర్,2024

## వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఆర్ఎస్పీ ఫౌండేషన్

వెల్దండా,నవంబర్,23(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల కేంద్రంలో ఆర్ఎస్పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోలే అశోక్ దొబ్బల భాస్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం 23 న జరుగునున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు, అదేవిధంగా మొదటి విజేతకు శనివారం ప్రవీణ్ కుమార్ చేతి మీద బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ప్రపంచంలో జరుగుతున్న శాంతి సాంకేతక విప్లవం ఏమిటి అదే ప్రజల జీవనోపాధిని ఎలా ప్రభావితం చేస్తుంది 2050 నాటికి మీరు ఎలా జీవిస్తారు అనే అంశాల పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు అదే విధంగా శనివారం ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా



కల్వకుర్తి లయన్స్ క్లబ్ దగ్గర రక్తదానం శిబిరం ఏర్పాటు చేయబడింది ఆర్ఎస్పి అభిమానులు టిఆర్ఎస్ అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రిన్సిపాల్ శ్రీధర్,టీచర్ స్వాతి,పిఈటి రవీందర్,ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు

## మాదిగ ఆత్మీయ సమ్మేళననికి లక్షలాదిగా తరలి వెళ్దాం..

### సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా పనిచేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి:బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

రేపు నల్గొండ జిల్లా కేంద్రంలో ని ఎన్ జి కాలేజీ గ్రౌండ్ లో జరగబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మాదిగలంత రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, , మాజీ కౌన్సిలర్ నాగరం అంజయ్య,పిలుపునిచ్చారు.

ఈరోజు భువనగిరి రహదారి బంగ్లాలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.

ఉమ్మడి నల్గొండ జిల్లా కేంద్రంలో మొదటి సారిగా నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనం ద్వారా జాతి ఐక్యతను చాటాలని దీనికోసం యాదాద్రి భువనగిరి జిల్లా లోని మండల, గ్రామాల వారిగా తరలిరావాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు,



మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు , జాతి బిడ్డలందరు హాజరు కావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టటానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని కోరారు....

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా పనిచేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి..

ఈకార్యక్రమంలో...ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ,బండారు రవి వర్ధన్ ఈరపక నర్సింహ పడిగల ప్రదీప్ కనుకుంట్ల బాబు DBMC మెంబర్ ,సిర్పంగా శివలింగం , MRPS జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ,నల్ల కృష్ణ ,గ్యాస్ చిన్న , సిరిపంగా సుబాష్ ,నాగరం శంకర్ జ్, ,కోళ్ల జహంగీర్, గంగారాం రమేష్ బండారు అశోకవర్ధన్ బొల్లెపల్లి అశోక్ నరికడపనర్సింగ్‌రావు లు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేద్దాం



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 22

హైదరాబాదులో నిర్వహించే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల సంఘం జన్నారం మండల నాయకులు కోరారు. శుక్రవారం మధ్యాహ్నం జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాలల సింహగర్జనకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. డిసెంబర్ 1న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో మాలల సింహగర్జన కార్యక్రమం ఉంటుందన్నారు . ఈకార్యక్రమానికి అందరూ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు ,సభ్యులు ,కులస్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఉన్నతాధికారులు

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 22

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా సివిల్ సప్లై డిఎం శ్రీలత, డిసిఎస్.ఓ బ్రహ్మ రావు జన్నారం మండలంలోని కలమడుగు మదనపల్లి పొన్కల్ తదితర గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల



అధికారులు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్

**- పేదవాడికి అండగా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్**
**- జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 22

మానుకోట జిల్లాలో ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ఉద్యోగం కూడా చూపిస్తున్నారు. ఈ విధంగా మహబూబాబాద్ జిల్లాలో ఉచితంగా టైలరింగ్, ద్విచక్ర వాహనాల మెకానిక్, కార్ మెకానిక్ తదితర కోర్సులలో శిక్షణ ఇచ్చి, గత నాలుగు సంవత్సరాలుగా ప్రథం ఎడ్యుకేషన్ లో శిక్షణ పొందిన వారు, వారి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థకి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా హారిక అనే అమ్మాయి మాట్లాడుతూ నేను ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లో నేను బ్యూటిషన్ కోర్స్ నేర్చుకున్నాను. మహబూబాద్ జిల్లాలోని అడవి ప్రాంతం బయ్యారం మండలం మాది చిన్నకారు వ్యవసాయ కుటుంబం నేను ఇంటర్ పూర్తి చేశాను. మా అమ్మ కుట్టు మిషన్ కుడతారు, మాకు పక్కా ఇల్లు కూడా లేదు ఈ విధంగా జీవితం సాగుతున్న క్రమంలో ఒకరోజు నాకు బయ్యారంలో సర్వే చేస్తున్న సమయంలో నాకు స్రవంతి మేడం కలిశారు, నాకు మేడం భద్రాచలంలో బ్యూటిషన్ ట్రైనింగ్ గురించి వివరించారు. వెంటనే నేను భద్రాచలం మా అమ్మ తో వెళ్లాను. శిక్షణ కేంద్రంలో ప్రవేశం పొందాను అసిస్టెంట్ బ్యూటీ తెరపిస్ట్ కోర్స్ శిక్షణ తీసుకున్నాను. కోర్సు పూర్తి చేశాక, మాకు అందుబాటులో ఉన్న బ్యూటీ సెలూన్ లో నాకు 15,000 జీతంతో ఉద్యోగ అవకాశాలు చూపించారు. ఇందులో కొంత జీతాన్ని మా ఇంటికి పంపిస్తున్నాను. నేను కూడా కొత్త కొత్తగా పనులు నేర్చుకుంటున్నాను ఇప్పుడు నేను 18,000 జీతంతో



ఉద్యోగం చేస్తూ చాలా హ్యాపీగా ఉన్నాను. ఇంతటి చక్కటి అవకాశాన్ని ఇచ్చినందుకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, శిక్షణ ఇచ్చినటువంటి మేడం లకు మరియు మానుకోట జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మేడం కు, సెంటర్ వాళ్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

అదేవిధంగా షేక్ నౌరైనా మాట్లాడుతూ నేను ప్రతాప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లో షోరూమ్ మోస్ట్ కోర్సు పూర్తి చేశాను. మాది మహబూబాద్ జిల్లాలోని కేసముద్రం, మాది చిన్నకారు వ్యవసాయ కుటుంబం. నేను మహబూబాబాద్ లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశాను. మాకు పక్కా ఇల్లు కూడా లేదు. ఈ విధంగా జీవితం సాగుతున్న క్రమంలో ఒకరోజు నా స్నేహితులకు, నాకు మహబూబాద్ లో స్రవంతి మేడం కలిసి జాబ్ కోసం వెతుకుతున్న నాకు మేడం ఈ ట్రైనింగ్ గురించి వివరించారు. స్రవంతి మేడం చెప్పిన విధంగా షాద్ నగర్ శిక్షణ కేంద్రంలో ప్రవేశం పొందాను షోరూం హోస్ట్ కోర్స్ శిక్షణ తీసుకున్నాను. కోర్సు పూర్తి చేశాక మాకు అందుబాటులో ఉన్న వరంగల్ లోనీ టీవీఎస్ షోరూం నందు మొదట 9,000 జీతంలో ఉద్యోగ అవకాశాలు చూపించారు. ఇందులో కొంత జీతాన్ని మా అమ్మ కి పంపిస్తున్నాను. ఇప్పుడు నేను చాలా హ్యాపీగా ఉన్నాను. ఇంతటి చక్కటి అవకాశాన్ని ఇచ్చినందుకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, శిక్షణ ఇచ్చినటువంటి సార్లకు, మేడం లకు మానుకోట కోఆర్డినేటర్ స్రవంతి మేడం కు సెంటర్ వాళ్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా ఇప్పుడు నేను 15వేలతో ఉద్దేశం చేస్తూ చాలా హ్యాపీగా ఉన్నాను.

అదేవిధంగా బయ్యారం మండలానికి చెందిన శివమణి మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలోని అడవి ప్రాతం బయ్యారంమండలం, మాది చిన్నకారు వ్యవసాయ కుటుంబం నేను ఇంటర్ పూర్తి చేశాను మా అమ్మ నాన్న వ్యవసాయ పని చేసుకుంటూ ఉంటారు, మాకు పక్కా ఇల్లు కూడా లేదు ఈ విధంగా జీవితం సాగుతున్న క్రమంలో ఒకరోజు నాకు బయ్యారంలో సర్వే చేస్తున్నారు అప్పుడు నాకు స్రవంతి మేడం కలిశారు, నాకు మేడం బైక్ మెకానిక్ శిక్షణ గురించి వివరించారు. వెంటనే నేను వరంగల్ వెళ్ళి శిక్షణ కేంద్రంలో ప్రవేశం పొందాను. ఆటోమోటివ్ ద్విచక్ర వాహన టెక్నీషియన్ కోర్స్ శిక్షణ తీసుకున్నాను. కోర్సు పూర్తి చేశాక మాకు అందుబాటులో ఉన్న మహబూబాద్ జిల్లాలోనీ నాకు బజాజ్ షో రూమ్ లో 11,000 జీతంతో ఉద్యోగ అవకాశాలు చూపించారు. ఇందులో కొంత జీతాన్ని మా ఇంటికి పంపిస్తున్నాను. నేను కూడా టెక్నీషియన్ గా పనులు నేర్చుకుంటున్నాను. ఇంతటి చక్కటి అవకాశాన్ని ఇచ్చినందుకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ నాకు శిక్షణ ఇచ్చినటువంటి మేడం లకు, స్రవంతి మేడం కు సెంటర్ వాళ్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ విధంగా మహబూబాబాద్ జిల్లాకు, తెలంగాణలో ఇతర ఇతర ప్రాంతాలకు చెందిన వారు శిక్షణ పొంది మంచి జీతాలకు ఉద్యోగాలు చేస్తూ, ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కి మంచి పేరు తెచ్చి పెడుతున్నారు.

## కంటి శస్త్ర చికిత్సలను వినియోగించుకోవాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మొదటి రోజు విజయవంతంగా జరిగిన 4 కంటి శస్త్ర చికిత్సలు



జనసముద్రం న్యూస్ : నవంబర్ 22
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిలో 15 లక్షల రూపాయలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని, ఈ రోజు కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని,ఈ సదుపాయాన్ని పేషంట్స్ జిల్లా ప్రజలు వాడుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైందని, మొదటిరోజు విజయవంతంగా 4 కంటి శస్త్ర చికిత్సలు ఆప్తామాలజిస్ట్ వైద్యులు డాక్టర్ సబీహా మరియు డాక్టర్ సింధూర నిర్వహించారని అన్నారు.

కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, నైపుణ్యం అనుభవం కలిగినవైద్యులు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని,వీటినిఅవసరంఉన్నప్రజలువినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి

జనసముద్రం న్యూస్ నవంబర్ 22

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం తొర్రూరు పిఎసిఎస్ సెంటర్ ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ తో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-



ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బి వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు దాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సొంటి రెడ్డి సంధ్యారాణి,సామ రామూర్తి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, సెంటర్ ఇన్చార్జి ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ కార్మిక సంఘంలో ఐఎన్టీయూసీ మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్ పటేల్ సమక్షంలో30 మంది చేరిక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 22

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో 30 మంది హమాలీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామారావు మరియు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్ సూచనల మేరకు ఐఎన్టీయూసీ కార్మిక సంఘంలో చేరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్ బయ్యారం మండల కార్యదర్శి, బరిగల ఉపేందర్ పాల్గొనికార్మికులను ఐఎన్ టి యు సి లోకి ఆహ్వానించడం జరిగింది



## అయ్యప్ప స్వామి మాలలో ఉండి ఇస్లామిక్ దర్గాలను సందర్శించిన సినీ నటుడు రాంచరణ్ పై భగ్గుమన్న హిందూ సమాజం



జనసముద్రం న్యూస్ నవంబర్ 22

తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలోని అయ్యప్ప భక్తులు సినీ నటుడు “రామ్ చరణ్” పై నిరసనలు వెల్లువెత్తు తున్నాయి.పవిత్రమైన అయ్యప్ప మాలలో ఉండి కూడా అజ్ఞానంతో, అహంకారంతో కడపలోని అమీన్పూర్ దర్గాను సందర్శించడానికి వెళ్ళాడు. నటుడు “రాం చరణ్” యొక్క ఈ అజ్ఞానాంధకారాన్ని యావత్ హిందూ సమాజము,యావత్ అయ్యప్ప భక్తులు తీవ్రంగా ఖండిస్తున్నాము.ఇప్పుడు మెగా లెవెల్లో ఉద్యమం ఊపందుకుంది. దర్గా స్టార్, నటుడు “రాం చరణ్” చేసిన పిచ్చి పనికి ఆందోళనలతో పాటు యావత్ భారత దేశంలో ఉన్న అయ్యప్ప భక్తులు ఆగ్రహాన్ని వెలిబుచ్చారు.అయ్యప్ప మాల ధరించి మసీదులోకి వెళ్లిన వ్యక్తి బొట్టు విభూది తొలగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. బొట్టు విభూది తొలగించి తలకు తెల్లరంగు రుమాలు చుట్టుకోవడం ఏమిటి అన్నారు. తమ మనోభావాలు దెబ్బతీసిన రామ్ చరణ్ వెంటనే అయ్యప్ప మాల తొలగించి, ఆ స్వామి వారిని క్షమాపణ కోరి బహిరంగ క్షమాపణ చెప్పాలి యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని అమ్మాపురం గ్రామ అయ్యప్ప బృందం కోరుతున్నారు.

## మాలల సింహగర్జన సభ కరపత్రిక ఆవిష్కరణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండల కేంద్రంలోని అన్నిగ్రామాల సంఘ సభ్యులతో డిసెంబరు 1న హైదారాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మాలల బహిరంగ సభకు చొప్పదండి మండలంలోని మాలలంతా అధిక సంఖ్యలో తరలి సభను విజయవంతం చేయాలని కోరిని మండల అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొలిపెల్లి మోహన్ తో పాటు అన్ని గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దర్లు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, తో కలిసి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 22

మహబూబాబాద్ జిల్లా ఈ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంతమంది రైతులకు డబ్బులు పేమెంట్ చేశారు, అని వివరాలు అడిగి తెలుసుకున్నారు,రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కేంద్రాలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత ధాన్యం తీసుకోవాలని, కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, ఎలక్ట్రానిక్ మిషన్లు, టార్పలిన్స్, కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, లారీలను, హామలిలాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు,

ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నాయని, అంచనా వేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,

రైతులకు ఎలాంటి సందేహాలు ఉంటే ధాన్యం కొనుగోలు ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్. 7995050789 సంప్రదించాలని సూచించారు,

ఈ సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డివోలు గణేష్, కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కేంద్రాల ప్రత్యేక అధికారులు,

కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# గంజాయి,డ్రగ్స్ మహమ్మారిని కూకటి వ్రేళ్ళతో పెకిలించి డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందిద్దాం-డివైఎఫ్

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.22,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-
దేశ భవిష్యత్,యువతపై ఆధారపడి ఉంది.దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు,నైపుణ్యం అవసరం.దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం.మార్పు రావాల్సింది యువతలో,మార్పు తేవాల్సింది కూడా యువతే,దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని,విచక్షణను,శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై,నిస్తేజంగా మారుతున్నారని బీబీనగర్ మండల కార్యదర్శి మంద కిరణ్ అన్నారు.శుక్రవారం రోజున బీబీనగర్ మండల పోలీసు స్టేషన్ వద్ద స్థానిక సీఐ సమక్షంలో SAY NO TO DRUG పోస్టర్ ఆవిష్కరించారు.అదే సందర్భంలో మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతున్నది."యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి,డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలి."
సకల అనర్థాలకు,అరాచకాలకు,హత్యలకు ప్రేరణగా నిలిచే గంజాయి,డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయకుండా సమాజం అభివృద్ధి చెందదు.గంజాయి,డ్రగ్స్ మారుమూల గ్రామాలకు,పట్టణాలకు,బస్తీలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయం.తెలంగాణ రాష్ట్రంలోడ్రగ్స్,గంజాయిదందా విస్తరిస్తున్నది.
బడిపిల్లల నుండి వర్సిటీ స్టూడెంట్స్ దాకా రోజు కూలీ నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు,వ్యాపారవేత్తలు ఈ మత్తు




మహమ్మారికిబానిసలవుతున్నారు.
గంజాయి కొనడానికి డబ్బుల్లేదని కన్నవారినే కడతేర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.గంజాయి దొరకడం లేదని,గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై మత్తు నుంచి బయటపడలేక ప్రాణాలు తీసుకుంటున్నారు.
మధ్యతరగతి ప్రజానీకమే లక్ష్యంగా పోలీసుల కన్నుగప్పిఅంతరపంటగాగంజాయిని సాగుచేయడం దాన్ని యువతరానికి అలవాటు చేసి,ఆ తర్వాత మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారు.పక్కా ప్లాన్ ప్రకారం యువకులకు,విద్యార్థులకు ఈ మాదక ద్రవ్యాలను అలవాటు చేస్తున్నారు.భ్రమల్లో తేలియాడించి,ఊహల పల్లకీలో ఊరేగించి,రంగుల ప్రపంచం చుట్టూ పరిభ్రమించేలా చేయగల శక్తి మాదక ద్రవ్యాలకుంది.ఈ డ్రగ్స్ కు అలవాటు పడిన వారికిమానవప్రపంచంతోసంబంధాలుండవు.మంచి చెడు విచక్షణ కనిపించదు.స్వప్నలోకాల్లో విహరిస్తూ, మత్తు వదలిన తర్వాత అనేక శారీరక,మానసిక బలహీనతలకు గురై,మళ్ళీ అదే మత్తుకోసం చేయకూడని అకృత్యాలన్నీ చేస్తారు.డ్రగ్స్ మాఫియా వలలో చిక్కిడ్రగ్స్ అక్రమ వినియోగానికి, చట్టవిరుద్ధమైన డ్రగ్స్ రవాణాకు పాల్పడతారు.
తెలుగు రాష్ట్రాల్లో లక్షల కోట్ల విలువైన 25 వేల కిలోల మాదక ద్రవ్యాలు విశాఖ పోర్టుకు దిగుమతి అయ్యాయి.కాకినాడకు అక్వా ఎక్స్ పోర్ట్ సంస్థకు సరఫరా అవుతున్నట్లు సిబిఐ గుర్తించింది.
హైదరాబాద్ శివార్లలో రసాయనాల తయారీ ముసుగులో మాదక ద్రవ్యాల తయారీ గుట్టుగా సాగుతుంది.ప్రభుత్వం పోర్టులను,ఎయిర్ పోర్ట్ లను ప్రైవేట్ పరం చేసిన తర్వాత తమ ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా చేస్తున్నారు.అదానికి చెందిన పోర్టులో 3 వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడింది.కేవలం సంఘటనలు జరిగినపుడు ప్రభుత్వాలు,అధికార యంత్రాంగం హడావిడి చేస్తున్నారే తప్ప నిరంతర నిఘా కొరవడింది.యాంటీ నార్కోటిక్స్ బ్యూరోని బలోపేతం చేసి మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.
మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా,డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదు అని అన్నారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన తక్షణ చర్యలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలి.అక్రమ రవాణాను అడ్డుకోవాలి.ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలి.
ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కౌన్సిలింగ్లను నిర్వహించాలి.విద్యా సంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలి.విద్యా సంస్థల దగ్గర ఉండే చిన్న చిన్న దుకాణదారులకు సైతం డ్రగ్స్,గంజాయి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి.
బస్తీలల్లో,గ్రామాల్లోఅవగాహనకార్యక్రమాలుచేపట్టాలి .యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలి.
ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు వొల్దాసు శ్రావణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో రోజు చేరుకున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి రిలే నిరాహార దీక్ష

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 22
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరుకుంది, ఈ రిలే నిరాహార దీక్షలు విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగింది, 5 వ రోజు దీక్షను ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ దీక్షను ప్రారంభించి మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వికలాంగులకు 6000 వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, గీతా కార్మికులకు 4000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పాటు చేసి సుమారు సంవత్సరం కావస్తున్న వికలాంగులను పట్టించుకున్న పాపానపోలేదు,
మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 26న హైదరాబాదులో ఇంద్ర పార్క్ లో మహాధర్నా ఉన్నందున



జిల్లాలో ఉండబడిన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాదర్నాని విజయవంతం చేయగలరని కోరుతున్నాం ,ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు చలగోల వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బైగల సహదేవులు, జిల్లా నాయకులు జిల్లా నాయకులు చెవుల వెంకన్న, నవీన్, మహిళ నాయకురాలు రమ, రేణుక, నానుకు, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు,

# నగునూరు గ్రామంలో సీలింగ్ కేసు భూమిలో ఉన్న ఇంటి నెంబర్లను అనుమతులను రద్దు చేయండి



**- సీలింగ్ కేసులో ఉన్న ఇంటి నెంబర్ 11-100 ను రద్దు చేయండి.**
**-ఏ ఐ ఎఫ్ బి జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్.**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 22 కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామంలో సీలింగ్ కేసులో ఉన్న సిసి నంబర్.1052/జె/755 వి సదశివరావు, సంబశివరావు ఉన్న భూమిలో ఇచ్చిన ఇంటి నెంబర్ ను: 11-100 ను రద్దు చేయాలనీ తేదీ : 3-10-2024 రోజున జిల్లా పంచాయితీ ఆఫీసర్ గారికి పిర్యాదు ఇచ్చిన దానిపై ఈ రోజు నగునూరు గ్రామపంచాయతీ ఆఫీస్ లో మండల పరిషత్ ఆఫీసర్ జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విచారణ చేయడం జరిగినది. ఈ విచారణలో పాల్గొన ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ నగునూర్ గ్రామ పంచాయితీ పరిధిలో సర్వేనెంబర్లు383,438,439,443,549,550,581,584,542 లలో ఇంటి నెంబర్ లు ఇచ్చిన వాటిని రద్దు చేయాలనీ, ఇంటి నెంబర్ : 11-100 లను రద్దు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది. 1975 నుండి నగునూర్ గ్రామంలోని పై సర్వే నెంబర్ లపై సీలింగ్ కేసులు నడుస్తున్న ఇంటి నిర్మాణ అనుమతుల ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఇచ్చిన ఇంటి నెంబర్ లు, రిజిస్ట్రేషన్ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎఫ్ బి జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత, ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఇంటి నిర్మాణ అనుమతులు తీసుకున్న చందు పాల్గొన్నారు.

# డిసెంబర్ 15,16,17 తేదీలలో చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.22,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం,జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలు పోరాటాల పురిటిగడ్డ చౌటుప్పల్ పట్టణంలో డిసెంబర్ 15,16,17 తేదీలలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.
శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్,భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరుగగా సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నాటినుండి నేటి వరకు సిపిఎం పార్టీ జిల్లా అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన




నిలిచిందని అన్నారు.గత పది సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో అనేక వైష్యమ్యాలు సృష్టించిందని అన్నారు.దేశ ప్రజల్లో స్వేచ్ఛ,స్వాతంత్రాలు,లౌకిక విధానం, పెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి మనవాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ చేస్తుందని ఆవేదన వెలిబుచ్చారు.బిన్న సంస్కృతులకు,సాంప్రదాయాలకు,ఆచారవ్యవహారాల తో కలిగిన సువిశాల భారత దేశంలో మతం అనే రంగును పూసి మనుషుల మధ్యన విభజనలు తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అన్నారు.
దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం బిజెపి మోడీ ప్రభుత్వము చేస్తుందని తెలిపారు.
మరోవైపునిత్యవసర వస్తువుల ధరలు పెంచిసామాన్య ప్రజల జీవితాలతో,వారి బ్రతుకులతో ఆడుతున్నారని విమర్శించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య,మోటే ఎల్లయ్య,అబ్దుల్లాపురంవెంకటేష్,కొండపురంయాదగిరి,మధ్యపురంబాల్నరసింహ,కళ్లెంలక్ష్మీనరసయ్య,బొల్లెపల్లి లీల తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్కాజిగిరి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వైనంపల్లి హనుమంతరావు...

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ,నవంబర్ 22:
ఇటీవల జరిగిన సామాజిక కార్యకర్త మహమ్మద్ రషీద్ కూతురు వివాహానికి మల్కాజిగిరి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో వివాహానికి హాజరుకాలేకపోయారు. నూతనంగావివాహం జరిగిన జంటను ఆశీర్వదించడానికి స్వయంగా శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెంబర్ 27 లో వధువు ఇంటికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వధువు తండ్రి మహమ్మద్ రషీద్, మహమ్మద్ జిలాని, మొహమ్మద్ అన్వర్, మొహమ్మద్ సమీతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ఆనంద్ గౌడ్, వెంకటేష్ యాదవ్, బి. కే శ్రీను, సంపత్ గౌడ్, ఉదారి సత్యనారాయణ యాదవ్, వేణు నాయుడు, మిరియాల



రామచందర్, శంకర్, జంగాల శ్రీరామ్ యాదవ్, సిరిగిరి రాజు, నవీన్, నాగరాజ్, సుజాత, బాలరాజు యాదవ్, దశరథ్, తో పాటు స్థానికులు విజయ్ కుమార్, గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ 35వ వార్డులో నివాసం ఉంటున్న ఎండి.జాంగిర్ కి 60,000 /-వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా సాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవలను ఆదర్శంగా తీసుకొని ఐలయ్య స్ఫూర్తితో వారి ఆదేశాల మేరకు భయ్యా జ్ఞానేందర్ సహాయ సహకారం ఇటీవల సాయిగూడెం గ్రామంలో మరణించిన దంతూరి చిన్న లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాజ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.మరియు సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాస రమేష్,ఉపాధ్యక్షులు సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లమాస కృష్ణ,గంగాధరి ఉపేందర్,చింతకాయల శీను,మైల శ్రీశైలం,దంతూరి వెంకటేష్,శ్రీ రామోజీ రమేష్,బొడ్డు మల్లేష్, ఎండి.మక్బూల్,గడిపే యాదెల్లి,గజ్జల శేఖర్,బయ్య రాజు,గోవిందు మల్లేష్,బొడ్డు శివ,ఆలెట్ సాగర్,యువజననాయకుడువరప్రసాద్,గ్రామస్తులుకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదానీపై వచ్చిన ఆరోపణలపై ప్రధాని సమాధానం చెప్పాలి

**- ఆయనను వెంటనే అరెస్టు చేసి విచారించాలి..**
**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్**



(జనసముద్రంన్యూస్
కరీంనగర్ ప్రతినిధి నవంబర్ 22)
అవినీతి ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన వ్యవహారంలో అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీని కేంద్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి విచారించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.
అదానీపై అమెరికాలో వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆయన ప్రియ మిత్రుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వాలని సూచించారు.
శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ అదానీ అవినీతి వ్యవహారం వల్ల అంతర్జాతీయంగా దేశానికే అప్రతిష్ట, చెడ్డపేరు తెచ్చి పెడుతుందని మండిపడ్డారు. అనేకసార్లు అదానీపై ఆరోపణలు వచ్చినా ప్రధాని మోదీ ఆయనను కాపాడుతున్నారని పేర్కొన్నారు. మోదీ అదానీలా బంధం భారత్ లో ఉన్నంత వరకే సురక్షితమని, అమెరికాలో ఆయన అవినీతి వ్యవహారం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పదేపదే అదానీ అవినీతి వ్యవహారాన్ని నిరంతరం ఎండగడుతున్నా ప్రధాని మాత్రం మౌనం వహించారని పేర్కొన్నారు. అదానీ విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నేడు నిజమయ్యాయని, ఇప్పటికైనా ప్రధానమంత్రి కళ్ళు తెరిచి అదానీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
భారతదేశంలోని విద్యుత్ ప్రాజెక్టులను దక్కించుకోవడానికి పలు రాష్ట్రాలు అధికారులకు అదానీ 2238 కోట్ల లంచాలు ఇచ్చారంటూ అమెరికాలో కేసు నమోదైన నేపథ్యంలో ఆదానీని వెంటనే అరెస్టు చేయాలని సూచించారు..

# కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కేశవల్ల కృష్ణ



వెల్దండ,నవంబర్,23(జనసముద్రం న్యూస్)
కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ డైరెక్టర్ గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేశమల్ల కృష్ణ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రిరేవంత్రెడ్డికిమరియుకల్వకుర్తి శాసనసభ్యులు కాశిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ నా బాధ్యతనునేనుసమర్థవంతంగానిర్వహిస్తానని కృష్ణ అన్నారు

# కమలానగర్ శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ నియామకం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనసముద్రం న్యూస్ 22:
కమలానగర్ , ఎస్ రావు నగర్ డివిజన్ లో గల సహస్ర లింగేశ్వర స్వామి ఆలయ కమిటీని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ, కమిటీ సభ్యులుగా పెద్ది నాగరాజ్, భీమ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ముదిగొండ లింగం, బి. నరసింహులు, సుంకు శ్రీకాంత్ రెడ్డి, నీల కంటి ప్రవీణ్ కుమార్, గద్దె భవాని, ఎం సి విష్ణు, శివకుమార్, ఉదయ్ కుమార్ రెడ్డి, పోతరాజును నియమించడం జరిగింది.

# అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

జనసముద్రం న్యూస్ ,నవంబర్ 22:
అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించారు.
పోలీస్స్టేషన్లోపెండింగ్లోఉన్నకేసులను పరిశీలించారు.
పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ వాటినిపరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.
రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణానుసమర్థవంతంగా అరికట్టాలని సూచించారు.
కోడిపందాలు,జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందిని వర్టికల్స్ వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు.ఎవరికి కేటాయించిన



విధులనువారినిసక్రమంగానిర్వర్తించాలనితెలియజేసారు.
విధులపరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ కరుణాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు యాయాతి రాజు, శివరామకృష్ణ,దమ్మపేట ఎస్సై సై కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి మండలంలోని వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించాము ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాముఖ్యత పోషకాహార లోపంతో వున్న పిల్లల గురించి కిషోర బాలికల రక్త హీనత గురించి ఆరోగ్య మహిళా ప్రోగ్రాం మరియు మొబైల్ వాడకం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ప్రి స్కూల్ విద్య చైల్డ్ హెల్ప్ లైన్ మహిళా హెల్ప్ లైన్ వృద్ధుల హెల్ప్ లైన్ గురించి అవేర్నెస్ ప్రొగ్రాం ద్వారా జరపడం, ఈ కార్యక్రమానికి సిడిపిఓ కస్తూరి మేడమ్, సూపర్ వైజర్స్, శశి కుమారి రమాదేవి మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శైలజ ఏఎన్ఎం లక్ష్మి అంగన్వాడీ టీచర్స్ రమ లక్ష్మి నర్సమ్మ రామాలక్ష్మి ఆశ తల్లులు హాజరయ్యారు

## వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన గోలి ప్రణీత పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన గొలనుకొండ యాదగిరి కుమార్తె వివహ నిచ్చితార్థ వేడుకకు హజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన యదాద్రి భువనగిరి జిల్లా మాజీ స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్,బీబీనగర్ మాజీ జెడ్పీటిసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో యదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహసభ జిల్లా అద్యక్షులు



మల్లగారి శ్రీనివాస్,మండల కోఅప్షన్ మాజీ సభ్యులు ఎండీ.అక్బరు,అమృతం శివ కుమార్,గొలనుకొండ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



జనసముద్రం నవంబర్ 22: డిండి :
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె.రాఘవి, ఎస్ .శ్రేష్ఠ,బి.అభినయశ్రీ ఈనెల 1న హాలియా లో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొని గెలుపొంది రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారు.ఈ నెల 23,24,25 తేదిలలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో నిర్వహించే పోటీలలో పాల్గొననున్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ నారయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులను ఉపాధ్యాయ బృందం సన్మానించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, శ్యాం సుందర్,బిక్షయ్య,సుశీల,రమాదేవి,వ్యాయామఉపాధ్యాయుడుఏ.రవి,సోమయ్య,కృష్ణ,బాలు,రవి,శ్రీను,జ్యోతి,శ్రీలత,రుమ్సా తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి నీ కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం నవంబర్ 22
జనసముద్రం న్యూస్
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను హైదరాబాదులో ఆమె నివాసంలో శుక్రవారం రోజున ఖానాపూర్ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయ వలసింది దేవాదాయా శాఖ మంత్రి కొండ సురేఖ ని కోరినట్లు ఆయన తెలిపారు సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ, అధికారులతో నివేదికలు తీసుకొని ఆలయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయుటకు హామీ ఇచ్చిందన్నారు.



## ర్యాగింగ్ చేస్తే క్రిమినల్ కేసులు



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం నవంబర్ 22
కుత్బుల్లాపూర్:ర్యాగింగ్‌తో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని బాలానగర్ ఏసీపీ హనుమంత్ రావు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ భాగ్యారధి డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఏసీపీ హనుమంత్ రావు మాట్లాడుతూ, "ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం. ర్యాగింగ్‌లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.
అదేవిధంగా, ర్యాగింగ్ తాలూకు నైతిక మరియు చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు వివరించి, మంచి విలువలను అలవరుచుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని, ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ DI కనకయ్య ,SI నాయుడు,SI హరీష్,Si సత్యనారాయణ,డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, డైరెక్టర్ గోవిందా రెడ్డి,డైరెక్టర్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణ, డైరెక్టర్ రమేష్ బాబు మరియు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి పరిశీలించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి.

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం నవంబర్ 22
ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికాలకు సూచిస్తూ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ వర్షపునీరు ఎక్కడా ఆగకుండా లెవెలింగ్ పాటించాలని తెలిపారు .
ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ విభాగం AE సునీల్ , వర్క్ ఇన్స్పెక్టర్ రాములు , వినాయక నగర్ అధ్యక్షులు సిద్ధిరాములు స్థానికులు నరసింహా రెడ్డి,ప్రవీణ్ కుమార్ , నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి , దిట్టకవి గౌతమ్ తదితరులు ఉన్నారు .



## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి వల్ల మూసాపేట్ డివిజన్ ఇందిరా నగర్ లో సిసి రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభం అయ్యాయి.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం నవంబర్ 22
రోడ్డు పునరుద్ధరణ వల్ల కొన్ని ఇళ్ళు రోడ్డు లెవెల్ కంటే దిగువకు చేరి వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తే అవకాశం ఉందని, అంతేకాకుండా చాలా రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ని సంప్రదించడంతో వెంటనే ఆ ప్రాంతంలో పర్యటించి స్థానికుల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. ఫోన్లో అధికారులకు సమస్యను వివరించి స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని సూచించారు. జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కూడా అక్కడికి చేరుకొని స్థానికులకు దాదాపు ఎలాంటి ఇబ్బందీ లేకుండా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు, కలుషిత నీటి సరఫరా నివారణకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గోపాల్,ఎ.ఈ లు రంజిత్,వర్షిని,తుకారాం, రాజు నర్సింహ,ప్రభాకర్,మంగమ్మ, బాలరాజు,యాదిలాల్, కృష్ణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి టిఫిన్ సెంటర్ నిర్వహణ ప్రవృత్తి కళాకారుడిగా కళా రంగంలో రాణించడం..

## స్వయంకృషితో 45 ఏళ్లుగా కళారంగంలో రాణిస్తూ ఔరా అనిపించుకుంటున్న సత్యనారాయణ

(జనసముద్రం న్యూస్,నవంబర్ 22)
కరీంనగర్ ప్రతినిధి
హుజూరాబాద్: వృత్తిరీత్యా చిన్నబండికొట్టు (హోటల్) పెట్టుకొని జీవనం పొందుతున్నప్పటికి.. ప్రవృత్తి మాత్రం గత 45 ఏళ్లుగా కళా రంగంపై తన కున్న మక్కువను ప్రదర్శిస్తూ పలువురిచే హౌరా(శభాష్) అనిపించుకుంటున్న హోటల్ సత్తెన్న(సత్యనారాయణ)పై ప్రత్యేక కథనం.
తన కుటుంబంలో కళాకారులంటూ ఎవరూ లేకపోయినప్పటికీ ప్రతి వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక కళలో ప్రావీణ్యం సంపాదించినట్లయితే సంఘంలో ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం దానంతట అవే లభిస్తుందనే నమ్మకంతో ఓ చిరు(హోటల్) వ్యాపారి స్వయం కృషితో 45 ఏళ్లుగా కళారంగంలో రాణిస్తూ అనేక అవార్డులు, రివార్డులు అందుకోవడమే కాక అధికారులు ప్రజాప్రతినిధుల చేత సత్కారాలు పొందుతూ అభిమానుల చేత ప్రశంసలు అందుకుంటు ఔరా అనిపించుకుంటున్నాడు. వివరాలలోకెళితే..!
మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామానికి చెందిన శ్రీమతి తెల్లోజు వజ్రమ్మ, శ్రీ లక్ష్మి నర్సయ్యల ఏకైక కుమారుడైన తెల్లోజు సత్యనారాయణ చెంజర్లలో ప్రాథమిక విద్య, మానకొండూర్ లో ఉన్నత విద్యను పూర్తి చేసిన తరువాత జీవనోపాధి నిమిత్తం 45 ఏళ్ల క్రితం హుజూరాబాద్ కు వచ్చి వరంగల్ రోడ్డులో ఓ ఇడ్లీ బండి పెట్టుకోవడం ద్వారా స్థానికులందరికి సుపరిచితులయ్యారు. చిన్నతనం నుండి సాంఘీక, పౌరాణిక నాటకాల పట్ల ఎంతో మక్కువ కలిగిన సత్యనారాయణ గత 45 సంవత్సరాల నుండి సాంఘిక పౌరాణిక , పద్య నాటకములు పోషిస్తున్నాడు. శ్రీ కృష్ణరాయబారము పద్య నాటికలో అర్జునుడు, నకులుడు, కృష్ణుడు, విధరుడు నాలుగు పాత్రలను పోషించి తనకు తానే సాటి అని ప్రేక్షకుల మన్ననలను అందుకున్నాడు.





శ్రీరామాంజనేయ యుద్ధం పద్య నాటకంలో శ్రీరాముడు పాత్ర పోషించి ప్రజల మరియు పెద్దల మన్ననలు పొందినారు. 2004లో హుజురాబాద్ లోనినటరాజనాటక కళాకారుల సంక్షేమ సంఘంలో సభ్యత్వం పొంది అనేక చోట్ల సత్యనారాయణ తన కళ ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. హుజూరాబాద్ మనవతా కల్చరల్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షుడైన తుపాకుల మొగిలయ్య దర్శకత్వంలో రూపొందించబడిన జంగపిల్లి నాటికలో సమ్మయ్య పాత్ర పోషించి అనేక మందిచే ప్రశంసలు అందుకున్నారు. 2006 డిసెంబర్ లో బ్రహ్మంగారి జీవితచరిత్ర నాటికలో పరిపూర్ణయాచారిగా, రైతుగోపయ్యగా,గోవిందయ్యగా పలు పాత్రలు పోషించి తన నటనాచాతుర్యాన్ని చాటుకున్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ 2007 సెప్టెంబర్లో 150 సంవత్సరాల ప్ర ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం సిపాయిల తిరుగుబాటుపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నానా సాహెబ్ పాత్ర పోషించి నిజామాబాద్ జిల్లా అప్పటి కలెక్టర్ రామాంజనేయులచే ప్రశంసలను, ప్రశంసాపత్రాన్ని పొందారు. కరీంనగర్, నిజామాబాద్ లో జరిగిన శాతవాహన ఉత్సవాలలో పాల్గొని కలెక్టర్లచే ప్రశంసలు పొంది ప్రశంస పత్రాలు అందుకున్నారు. 2019లో కళాకారుల సభ, ఈ 69 న్యూస్ వారి ఆధ్వర్యంలోసన్మానం, ప్రశంస పత్రాలు పొందినారు. కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2021లో ప్రశంసా పత్రం, సన్మానం పొందినారు. అదే సంవత్సరంలో తెలుగు నాటక రంగ పురస్కారం అందుకున్నారు.
2023 ఫిబ్రవరిలో హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ప్రదర్శించిన తన కళకు ప్రశంసా పత్రం, సన్మానం అందుకున్నారు. 2023 సెప్టెంబర్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాదు లో సత్యనారాయణ తెలుగు వెలుగు జాతీయ అవార్డు అందుకున్నారు. అదే నెలలో మహానంది జాతీయ పురస్కారం, ప్రశంసా పత్రంతో పాటు సన్మానం పొందినారు. 2014లో అప్పటి కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా గ్రామీణ కళామీదుగా అవార్డు అందుకున్నారు. 2008 ఫిబ్రవరిలో శ్రీ కృష్ణరాయబారము, పద్మ నాటికలో నకులుని పాత్రను పోషించడం తనకు మంచి గుర్తింపును తెచ్చిందని సత్యనారాయణ తెలిపారు. కళారంగంలోనన్నుప్రోత్సహించినవారికి,సహకరించిన వారికి, ప్రశంసలు, అవార్డులు అందజేసిన కళా సంస్థలకుఎల్లప్పుడూరుణపడిఉంటానని కళాకారుడు తెల్లోజు సత్యనారాయణ తెలిపారు.
గత 45 సంవత్సరాలుగా నాటక కళా రంగంలో రాణిస్తూ ఇప్పటికీ ఔరా అనిపించుకుంటున్న సత్యనారాయణ హుజూరాబాద్ ప్రాంతంతో పాటు జిల్లాలోనే కాక, రాష్ట్రంలోని కళా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణం.

## సిపిఐ ఆధ్వర్యంలో గుర్రం యాదగిరి రెడ్డి నాలుగో వర్ధంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.22,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో గుర్రం యాదగిరి రెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ హాజరై గుర్రం యాదగిరి రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం మాట్లాడుతూ నిజాం నవాబు పరిపాలన పై తిరుగుబాటు జెండా ఎగరవేశారని,విశాల్ మాట తూటలతో అగ్నిజాలులై ఎగిసిపడిన యుద్ధ కిరీటం గుర్రం యాదగిరి రెడ్డి అని అట్లాస్ సైకిల్ నుంచి ఆరంభమైన ఆయన జీవితం అసెంబ్లీ మెట్ల దాకా కొనసాగింది అని నిజాయితీకి నిలువుట అర్థమై జనాల మధ్యలో జననాయకుడిగా అయ్యారు.గుర్రం ఎరుపుతోనే మెరుపు ఉంది పోరాడే సాహస సమరశక్తి ఉంది అని గుర్రం భాషించే వాడు గమనం గమ్యం ఘర్షణ కిరణాలను అధిగమించి నిజాం పై నిప్పులు చెరిగి కాసిం రజిని దుర్మార్గ పాలనను ఎదిరించి ఎర్రని జెండా ఎగరవేశారు.సుద్దాల యుద్ధయోధుడు గుర్రం ప్రజ లాల్లో అగ్నికిరటమై నిలిచాడు.ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టాసుఖాలను గమ్యాన్నిస్తూ ఆదర్శంగా జీవనాన్ని గడుపు తూ ఎలాంటి ఆస్తులు పాస్తులు సంపాదించుకోకుండా నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారు.13వ ఏటా తెలంగాణ సాయుధ పోరాట ఆకర్షితుడై బాల సంఘంలో



చేరారు.75 ఏళ్ల పాటు కమ్యూనిస్టు పార్టీలో వివిధ పదవులు పోషించారు అప్పటి రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్ల తెదేపామిత్రపక్షంగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.యాదగిరి రెడ్డి నియోజకవర్గ అభ్యర్థి కోసం ఎంతగానో కృషి చేశారు.నియోజకవర్గం పరిధిలో సాగుతాగునీరు విద్యుత్ గ్రామీణ రహదారులు వంటి అభివృద్ధికి కార్యక్రమాలు చేసి ప్రజాదారణ పొందాడు.రాష్ట్రంలో పత్తి రైతుల కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించి రాష్ట్రంలోనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి ప్రయత్నం చేశారు.
అప్పట్లోనే 1952 సంవత్సరములు స్థానికుడైన జాలిగామ శేషగిరిరావు పై జాకీర్దారుపై పోరాటాలు చేసి ఆనాడే 560 ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత గుర్రం యాదగిరి రెడ్డికి దక్కింది.
స్వగ్రామంలో సుద్దాలలో పశువుల కొరకు వైద్యము చేసేందుకు వైద్యశాలనువిద్యుత్ సబ్ స్టేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఏర్పాటుకు పాటుపడ్డాడు.మోత్కూర్ బికేరు వాగుపై వంతెన అమలు కొరకు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించినారు.మూసినదిపై వంతెన నిర్మాణము ఈయన హయాంలోని నిర్మించడం జరిగింది.
నియోజకవర్గం పరిధిలో అనేక గ్రామాలలో పేదలకు సొంత ఇల్లు నిర్మాణం రహదారులు నిర్మాణం చెరువులు విద్యాసంస్థలు అభివృద్ధి చేశారు.ఆయన చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కొరకు ప్రజా సంఘాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిత్యం కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉండేవాడు.22-11-2020తేదీన తుది శ్వాస విడిచారు.ఆయన నిస్వార్థ సేవకుడు ప్రజానాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదెగాని మాణిక్యం,సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు,సీనియర్ నాయకులు బీరకాయల మల్లేష్,జీలకపల్లిగణేష్,బీరకాయలమధు,మారబోయిన దేవరాజు,మారబోయిన బాల నర్సయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యగూడ పోతుగూడలో శంఖుస్థాపనలో అదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే



ఖానాపూర్ నియోజకవర్గం, నవంబర్ 22, (జన సముద్రం న్యూస్):- ఆదిలాబాద్ నియోజక వర్గంలో దివ్యగుడ, పోతుగూడలో ఎంపిఎస్ భావనలను అదిలాబాద్ ఎంపీ జీ నాగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కలసి ప్రారంభించారు.శుక్రవారం అదిలాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సమావేశానికి అదిలాబాద్ ఎంపీ జీ నాగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు పూల మాలతో దివ్యగుడా, పోతుగూడ గిరిజన గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆదివాసుల్లో వెనుక బడిన జాతులు కోలం, తోటి కులాలకు ఆర్థికంగా బలోపేతం చేయుటకు దేశంలో 87 వేల కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి.



నవంబర్ 22 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామ శివారు లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన ఉడుతల అంజయ్య హైదరాబాదు నుండి తిరుగండ్లపల్లి గ్రామానికి తన ఎలక్ట్రిక్ స్కూటీ పైన వస్తుండగా మార్గమధ్యలో గొడుకొండ్ల గ్రామ శివారులోని రిజర్వాయర్ దగ్గర్లో నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే పై, TS05FH2731 నెంబర్ గల కారు అతివేగంగా వచ్చి అంజయ్య నడుపుతున్న ఎలక్ట్రిక్ స్కూటర్ని వెనుక వైపు నుండి బలంగా గుద్దడంతో అంజయ్య తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మరణించినాడు. ఉడతలు అంజయ్య కొడుకు ఉడతల రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు ప్రారంభించినట్లు చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలియజేశారు.

# అక్రమ ఆయుధాల కేసులలో .. నలుగురు అరెస్ట్.. ఐదుగురు పరారీలో

## కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ గౌస్ ఆలం

ఖానాపూర్ నియోజకవర్గం
నవంబర్ 22 జనసముద్రం న్యూస్

అక్రమంగా తరలిస్తున్న మరణ ఆయుధాలను ఆదిలాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఈ కేసులో తొమ్మిది మందిపై కేసు నమోదు చేయగా నలుగురు నిందితులు అరెస్ట్ చేశారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. అలాగే నాలుగు పిస్టల్స్, 8 మ్యాగజిన్స్, 18 రౌండ్స్ స్వాధీనం, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను శుక్రవారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ నిషేధిత జనశక్తి దళ ఏర్పాటుకై నిందితులు ఆర్థికంగా ఆయుధపరంగా దళం పునర్నిర్మాణం చేస్తుండగా జిల్లా పోలీసులు పక్క సమాచారంతో వారిని పట్టుకుని వారి ఆలోచనలను ఏర్పాటను విచ్ఛిన్నం చేయడం జరిగిందని తెలిపారు. ఏ1 గా వెంకటరెడ్డి గతంలో జనశక్తి పార్టీలో పనిచేసి అరెస్టు అయ్యారని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా తన మిత్రుడి హత్య కేసుకు ప్రతీకార చర్యగా, అదేవిధంగా జనశక్తి పార్టీని తిరిగి ఉమ్మడి కర్నూలు జిల్లాలో స్థాపితం చేయడానికి నల్లగంటి ప్రసన్నరాజు ఆర్థిక సహాయం చేశారన్నారు.

ఏ1 వెంకటరెడ్డి తన అనుచరుడు ఏ3 హేమ కాంత్ రెడ్డి కలిసి ఏ2 దిలీప్ అతని రెస్టారెంట్ లో పనిచేసే భైరవ్ చెప్పిన వ్యక్తితో కలిసి కాశీకి వెళ్లి ఉండగా,



వారితో వచ్చిన వ్యక్తి బీహార్ రాష్ట్రం మ్యుంగార్ రైల్వే స్టేషన్ కు వెళ్లి పిస్టల్స్, బుల్లెట్లను సేకరించి తిరిగి కాశీకి వచ్చరన్నారు. తిరిగి వెళ్లే క్రమంలో చాంద టీ బైపాస్ రోడ్డు వద్ద పక్కా సమాచారంతో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై ముజాహిద్ మరియుసిబ్బంది కలిసి తనిఖీ చేశారని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఏ2 దిలీప్ ఏ3 హిమకాంత్ రెడ్డి లు నాలుగు 7.65 ఎంఎం పిస్టల్స్, 8 మ్యాగజైన్లు, 18 లైవ్ రౌండ్ లను, వారు ప్రయాణించిన కారును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేశామన్నారు. గురువారం రాత్రి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న సూత్రధారి ఏ1 వెంకట్ రెడ్డి, పిస్టల్స్ కొనుగోలుకు ఆర్థిక సహాయం చేసిన ఏ4 ప్రసన్న రాజుల ను గురువారం రాత్రి అరెస్టు చేసి శుక్రవారం ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. ముఖ్యంగా ఈ కేసులో ఏ2 మైల దిలీప్, శ్రీశైలం రుచులు అనే రెస్టారెంట్ ఏర్పాటు అనుమతులపై తనకు పరిచయమున్న ఏ1 వెంకటరెడ్డికి సున్నిపెంట గ్రామంలో ఆదిత్య రెస్టారెంట్ యజమాని ని సహాయం కోరడం జరిగిందన్నారు. తదుపరి మైల దిలీప్ రెస్టారెంట్లో పని చేసే బీహార్ వాస్తవ్యుడైన భైరవతో బేరాన్ని ఏర్పాటు చేసుకొని, ఏ1 వెంకటరెడ్డి ఇంటి నుండి ఏ4 నల్లగంటి ప్రసన్న రాజు చేసిన ఆర్థిక సహాయంతో డబ్బులను తీసుకొని ఏ2 దిలీప్, ఏ3 హిమకాంత్ రెడ్డి, కుక్ భైరవ్ చెప్పిన వ్యక్తి సహాయంతో కాశి కి వెళ్లి అక్కడ రెండు రోజులపాటు ఉండి బీహార్ మ్యుంగిర్ రైల్వే స్టేషన్ లో పిస్టల్స్ ను తీసుకొని ఆదిలాబాద్ మీదుగా తిరిగి వస్తున్న క్రమంలో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఏ1 వెంకట్ రెడ్డి పై ఇదివరకే టాడా కేసు, వివిధ సంఘవిద్రోవశక్తుల కేసులలో, హత్య కేసులలో కీలక పాత్రగా వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతనిపై మూడు హత్య కేసులు, ఒక హత్య ప్రయత్నం కేసు, నాలుగు జనశక్తి కి సంబంధించిన కేసులు,రెండు టాడా కేసులు మొత్తం 10 కేసులలో పాత్ర ఉన్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మిగిలిన నిందితులను అరెస్టు చేయడానికి ఆంధ్రప్రదేశ్, బీహార్, తెలంగాణ రాష్ట్రాలకు పంపడానికి ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిదర్, కరుణాకర్, డి సాయినాథ్,ఎస్సైలుముజాహిద్సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రార్థన స్థలాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి



జనసముద్రం న్యూస్ భీమిని నవంబర్ 23.

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రార్థన మందిరాలైన దేవాలయాలు చర్చిలు మసీదుల్లో సీసీ కెమెరాలు తప్పకుండా అమర్చుకోవాలని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు శుక్రవారం భీమినిపోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రార్థన మందిరాలపై దాడులు జరగడం అనవాయతిగా మారిందని కొంతమంది పోకిరీలు తాగిన మైకంలో దేవాలయాలపై రాళ్లు ఇవ్వడం విగ్రహాలను ధ్వంసం చేయడం ప్రార్థన మందిరాల వద్ద అలజడలు సృష్టించడం మత విద్వేషాలను రెచ్చగొట్టేలాగా పోకిరీలు ప్రవర్తిస్తున్నారని ఇలాంటి ఘటనలు జరుగుతున్న దృష్ట్యా తమ తమ ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఈ దుచ్చర్యలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించే అవకాశం సీసీ కెమెరా ద్వారా ఉంటుందని కాబట్టి ప్రతి దేవాలయం మసీదు చర్చిల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ అన్నారు ఒకవేళ ఎవరైనా సీసీ కెమెరాలు అమర్చుకోకపోతే వారిపై చర్యలు తీసుకోవడం తప్పదని ఇలాంటి సంఘటనలు జరిగిన సరైన ఆధారాలు దొరకక పోలీసులు సహకారం అందించలేని పరిస్థితి ఉంటుందని కాబట్టి సీసీ కెమెరాలు ఆయా ప్రార్థన మందిరాల వద్ద తప్పకుండా అమర్చుకోవాలని సూచించారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చర్చిలు దేవాలయాలు మజీదులను టార్గెట్ చేసుకొని తాగిన మైకంలో అలజడి సృష్టించే ప్రయత్నం చాలామంది పోకిరీలు చేస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలంటే కచ్చితంగా అందరు సీసీ కెమెరాలు అమర్చుకునే ప్రయత్నం చేయాలని అన్నారు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఎందుకంటే ఎల్లప్పుడూ ప్రార్థన మందిరాల వద్ద ఎవరు కాపలా ఉండని పరిస్థితి ఉంటుందని 24 గంటలు కాపలా ఉండలేని పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతయని సిఐ అన్నారు సిఐ వెంట భీమిని ఎస్సై విజయ్ కుమార్ సిబ్బంది ఉన్నారు

# నవంబర్ 29న సిద్దిపేటలో పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభ

## –సిద్దిపేటలో కరపత్రాల ఆవిష్కరణ



జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 22 :(కోహెడ ప్రసాదరావు) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఏర్పడి యాభై సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నవంబర్ 29వ తేదీన సిద్దిపేటలో పీ.డీ.ఎస్.యు అర్థ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్లో కరపత్రాల ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , టిపిటిఎఫ్ సీనియర్ నాయకుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జార్జిరెడ్డి స్ఫూర్తితో 50 ఏళ్ల కాలంగా పీ.డీ.ఎస్.యూ శాస్త్రీయ విద్య సాధన,కామన్ స్కూల్ కోసం ఉద్యమిస్తుందని అన్నారు.ఎంతోమంది విద్యార్థి ఉద్యమంలో అమరులు అయ్యారని తెలిపారు.ఈనెల 29న సిద్దిపేటలో పీ.డీ.ఎస్.యూ అర్థ శతాబ్దోత్సవ సభ నిర్వహిస్తుందని దీనికి ప్రముఖ కవి నందిని సిదారెడ్డి, సినీ నటుడు అభయ్ నవీన్,పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ తో పాటు ఉపాధ్యాయులు,మేధావులు , పీ.డీ.ఎస్.యూ పూర్వ విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి ,పీడీఎస్.యు పూర్వ విద్యార్థి నాయకులు శేఖర్,పులి రాజు,సంఘం నాయకులు గణేష్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సన్మానించిన శంకర్ గౌడ్



జనసముద్రం న్యూస్ నవంబర్ 22,మంచిర్యాల జిల్లా ప్రతినిధి,

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్ శుక్రవారం రోజున పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని తన ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ సంఘం మోకు దెబ్బ రాష్ట్ర నాయకులుగా కొనసాగుతున్నానని గౌడ కుల సంఘానికి వృత్తికి చెందిన పలు సమస్యలు విన్నవిస్తూ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరమన్నారు. చెన్నూరు బెల్లంపల్లి నియోజక వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న వినోద్, వివేక్, ఎమ్మెల్యే లకి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు తన వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

# పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం

## - పాఠశాల పూర్వ విద్యార్థి బృందం



జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 22 :

సిద్దిపేట జిల్లా కోహెడ గురుకుల పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థి మృతి చెందడంతో అతని కుటుంబానికి బాసటగా నిలిచి ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థుల కథనం ఇది. సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటా మండలానికి చెందిన సావనపెల్లి స్వామి (2007-08 ఎస్.ఎస్.సి బ్యాచ్) కోహెడ గురుకులంలో చదువుతున్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కోహెడ గురుకుల పాఠశాలలో చదువుకున్న తన తోటి మిత్రులు(2007-08 బ్యాచ్) , పూర్వ విద్యార్థుల తమ వంతుగా 1,40,000(ఇందులో ఒక లక్ష రూపాయల పై చిలుకు 2007-08 బ్యాచ్) రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

కోహెడ గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన అందరం కలిసికట్టుగా ముందుండి అన్ని విధాలుగా భరోసా ఇస్తామని స్వామి మిత్రులు, పాఠశాల విద్యార్థి బృందం తెలియజేసారు. విద్యార్థులు ఇచ్చిన ఆపన్న హస్తముతో పలువురు అభినందిస్తున్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి..!



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం నవంబర్ 22

తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను సీఎం అడిగి తెలుసుకు న్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమం త్రి,ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఆగస్టు 28న సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. యూపీఏ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం ప్రకటన చేసిన రోజు.. సోనియాగాంధీ బర్త్‌డే.. రాష్ట్రంలో కాంగ్రెస్? పార్టీ ప్రమాణ స్వీకారం చేసిన రోజైన... డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సీఎం రేవంత్? రెడ్డి, గతం లోనే నిర్ణయించిన విషయం తెలిసిందే...

# గ్రామాల్లో సభ్యత్వ నమోదు చేయిస్తున్న పామిడి టిడిపి సీనియర్ నాయకులు



జనసముద్రం న్యూస్ నవంబర్ 22 ( పామిడి రూరల్ )

పామిడి మండల పరధి లో ఉన్నటువంటి ఎద్దులపల్లి గ్రామపంచాయతీ నందు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలు మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కత్రిమల ప్రభాకర్ చౌదరి, గౌస్ పీరా, జింకల సంజీవ వెంకటరామిరెడ్డి, సుంకప్ప, నల్లబోతుల శీనా, హమాలీ గోపాల్ ఈడిగ వెంకటనారాయణ, ఇమాములు, జయరాముదు, శివ, మంగల తిప్పయ్య, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా రావి వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.22.

- రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా రావి వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజి డిప్యూటీ స్పీకర్ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బూరగడ్డ వేదవ్యాస్ .
- వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రావి వేంకటేశ్వర రావుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు.
- రావి వేంకటేశ్వర రావు అంటే విలువలతో కూడిన రాజకీయానికి నిదర్శనం అని అన్నారు .
- రావి వేంకటేశ్వర రావుపై చంద్రబాబు కి ఉన్న అభిమానానికి ఈ పదవి నిదర్శనం.

# నాటుసారా తయారీ దారులపై ఉక్కుపాదం : ఎం రవికుమార్ రెడ్డి.



మాచర్ల , జనసముద్రం న్యూస్
నవంబర్ 22.

నాటుసారా తయారీదారులపై ఉక్కు పాదం మోపినట్టు అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎం రవికుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిషేధిత నాటుసారా అమ్మకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.వెల్దుర్తి, దుర్గి మండలాల పరిధిలోని గుళ్ళపాడు, పర్ల బావి తండా, చంద్ర కుంట తండాలలో దాడులు నిర్వహించి 3 వేల లీటర్ల నాటు సారా బట్టిలను ధ్వంసం చేసి 7మందిపై కేసు నమోదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. సారా తయారీకి బెల్లం అమ్మిన దుకాణా దారులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని, మాచర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 17 బెల్ట్ షాపులపై కేసు నమోదు చేసి 55.5 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని 17 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో గుంటూరు,పల్నాడు ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గద్దె సూర్యనారాయణ, కె మణికంఠ, గురజాల మాచర్ల సిఐలు రేఖ, ఎన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 28 పేద కుటుంబాలకు దుప్పట్లు అందించిన గొప్ప మనసున్న దాతలు

## చల్లా .రాజమోహన్ రెడ్డి, చల్లా .మధుశ్రీ దంపతులు



రైల్వే కోడూరు న్యూస్ నవంబర్ 22

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంపెద్దఓరంపాడుగ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె వాస్తవ్యులు రైల్వే కోడూరు పట్టణం నివాసులు మాజీ సర్పంచ్ మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ మాజీ రైల్వే కోడూరు నియోజకవర్గం సిండికేట్ ప్రెసిడెంట్ కీర్తిశేషులు చల్లా జయరామిరెడ్డి, మరియు వీరి సోదరులు ఉమ్మడి కడప జిల్లా ఆదర్శ రైతు కీర్తిశేషులు చల్లా. రామకృష్ణారెడ్డి, అన్నదమ్ముల జ్ఞాపకార్థం చల్లా రామకృష్ణారెడ్డి గారి కుమారుడు చల్లా. రాజమోహన్ రెడ్డి మరియు కోడలు చల్లా మధుశ్రీ దంపతులు ఇద్దరూ కలిసి పెద్దలు వారి రోజులలో పేద కుటుంబాలకు ఎన్నో రకాలుగా సహాయం అందిస్తున్న విషయాలను తెలుసుకొని నేటి చలికాలం దృష్టిలో ఉంచుకొని దాదాపు 26 పేద కుటుంబాల వారికి దుప్పట్లను కీర్తిశేషులు చల్లా. జయరాం రెడ్డి, కీర్తిశేషులు చల్లా రామకృష్ణారెడ్డి అన్నదమ్ముల జ్ఞాపకార్థం సదరు పాపి రెడ్డి పల్లె గ్రామ సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం నందు అందించారు ప్రతి సంవత్సరం పెద్దవారి జ్ఞాపకార్థం పేదలకు ఏదో ఒక సహాయం అందిస్తామని దాతలు చల్ల రాజమోహన్ రెడ్డి, చల్లా మధు శ్రీ దంపతులు పేద కుటుంబాల మనసులలో సంతోషాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం మా వంతు సహాయం అందుతుందని తెలిపారు.


# తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపుతో ముందుకు వచ్చిన నాయకులు.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
ప్రతినిధిబీ నవంబర్ 22

ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపుతో ఏలూరు పార్లమెంట్ పరిధిలోని నాయకులు శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తొలి రోజు ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున 20 మంది నాయకులు చెల్లించి ఎంపీ సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు మరికొందరు నాయకులు సిద్ధంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. తన పిలుపుకు స్పందించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను ఎంపీ అభినందించారు. శాశ్వత సభ్యత్వ నమోదుకు సహకరించిన నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ, శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా అత్యధిక సభ్యత్వాలు చేసి ఏలూరు పార్లమెంటును ఆదర్శంగా నిలపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# హిందుస్థాన్ సానిటరీ వేర్ గోడౌన్ లో అగ్నిప్రమాదం





యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి హిందుస్థాన్ సానిటరీ వేర్ గోడౌన్ లో అగ్నిప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కొంతమేర ఆస్తి నష్టం జరిగినప్పటికీ ఇలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పేశారు.అగ్ని ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram